

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 213 | ఆదివారం 19 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05

# మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును ఓడించడం దుర్మార్గం




- మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే!
- మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుపడి జాతికి ద్రోహం చేశారు
- మహిళల్ని ఓటు అడిగే పార్టీలు వారి సాధికారతను ఎలా అడ్డుకుంటాయి
- నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నిరసన ర్యాలీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**నిడదవోలు**

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు జాతికి ప్రత్యేకించి మహిళలకు ద్రోహం, అన్యాయం చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ బిల్లును అడ్డుకున్నందుకు నిరసనగా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నేతలతో కలిసి సీఎం ఈ నిరసన ర్యాలీలో ప్లకార్డులు చేతపట్టుకుని నడిచారు. మహిళా బిల్లును అడ్డుకున్న రోజును ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు మహిళా ద్రోహులని పేర్కొన్నారు. మహిళా సమాజానికి ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ పార్టీలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల్ని ఓటు బ్యాంకుగా చూసే

- మిగతా3లో



## కేంద్రం ఆదుకుంది.. శనగ రైతులకు ప్రయోజనం కలిగింది

- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మాట్లాడిన మంత్రి అచ్చెన్న
- క్రాప్ డైవర్షన్ వల్ల మొక్కజొన్న సాగు, దిగుబడి పెరిగిందని కేంద్రానికి వివరించిన మంత్రి అచ్చెన్న

## దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం

- భారత్ అనే భావనను పరిరక్షించడానికే బిల్లును ఓడించాం
- డీలిమిటేషన్‌పై రాహుల్ గాంధీ
- పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కలిసి బిల్లును అడ్డుకున్నామన్న రాహుల్
- దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల బలం తగ్గించడమే కేంద్ర లక్ష్యమని విమర్శ
- తమిళనాడు సంస్కృతి, భాషపై బీజేపీ-ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయన్న ఆరోపణ



## 2శాతం డీఏ పెంపు, గ్రామాలకు రూ.83వేల కోట్లు, కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం



- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు 2%డీఏ పెంపు
- జనవరి 2026 నుంచి అమలు
- గ్రామీణ రహదారులకు రూ.83,977 కోట్లతో పీఎంజీఎస్‌వైపై పొడిగింపు
- ఏపీలో రాజమండ్రి, విశాఖ మధ్య కొత్త రైల్వే లైన్లు



## విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకుంటాయ్

- జీవితాంతం ఆ విషయంలో చింతిస్తాయ్
- విపక్షాలు జీవితాంతం పశ్చాత్తాపపడతాయని ప్రధాని మోదీ వ్యాఖ్యలు
- మహిళల హక్కులను అడ్డుకున్నారని కిరణ్ రిజిజు ఆరోపణలు
- మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయింది

## ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయం



- ప్రభుత్వానికి చీకటిరోజు
- మహిళా రిజర్వేషన్ల బిల్లుపై ప్రియాంక గాంధీ
- మహిళా రిజర్వేషన్ల బిల్లుపై ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ ప్రయోజనాల కోసమే బిల్లును తీసుకొచ్చినట్లు వ్యాఖ్య
- కేంద్రంపై విమర్శలు

# ఈ నెల 30వ తేదీ వరకు స్వీయ జనగణన

- మీ స్మార్ట్ ఫోన్ ద్వారా ఇలా నమోదు చేసుకోండి
- స్మార్ట్ ఫోన్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ
- అధికారిక వెబ్‌సైట్ సాయంతో ప్రజలు స్వయంగా వివరాలన్నీ నమోదు చేసుకునే అవకాశం
- ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు




**అమరావతి**

డిజిటల్ విప్లవం కొత్త పుంతలు తొక్కడంతో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాలన, సేవల్లో సైతం వీటి ప్రభావం ఎంతో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఈ కోవలోనే ప్రభుత్వ గణాంకాల సేకరణ పద్ధతులు కూడా మారుతుండటం ఇప్పుడు గమనించాల్సిన విషయం. గతంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలను సేకరించేవారు. కానీ ఇప్పుడు ఆ శ్రమ లేదు. కేవలం మీ స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా మీరే స్వయంగా మీ మీ వ్యక్తిగత వివరాలన్నింటినీ నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానం ప్రస్తుతం అందుబాటులోనికి వచ్చింది. ఇది ఏ విధంగా పని చేస్తుందో, వాటి వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వాలు నిర్వహించేటటువంటి జనాభా -

మిగతా3లో

# 2 వేల మంది హజ్ యాత్ర



- ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం
- గన్నవరం విమానాశ్రయం నుంచి నేడు, రేపు మక్కాకు వెళ్లనున్న హజ్ యాత్రికులు
- ఈ ఏడాది రాష్ట్రం నుంచి 2 వేల మంది హజ్ యాత్రకు వెళ్లనున్నట్లు తెలిపిన మంత్రి ఫరూక్

**అమరావతి**

గన్నవరం విమానాశ్రయం నుంచి శని, ఆది వారాల్లో రెండు విడతలుగా రాష్ట్రానికి చెం దిన హజ్ యాత్రికులు బయలుదేర నున్నా రని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిన అవుటపల్లిలోని కన్వెన్షన్‌లో

- మిగతా3లో



## హోర్ముజ్ వద్ద ఉద్రిక్తత.. రెండు నౌకలపై కాల్పులు

## జలసంధి దాటిన భారత నౌకలు

## పార్లమెంటు ఉభయసభల నిరవధిక వాయిదా

- మహిళా రిజర్వేషన్లపై రాజ్యసభలో ప్రైవేటు బిల్లు
- ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సెషన్
- 3 రోజుల ప్రత్యేక సెషన్‌లో ఆమోదానికి నోచుకోని బిల్లులు
- స్పీకర్ ఓం బిర్లాను కలిసిన ప్రధాని, కేంద్ర మంత్రులు, ఎంపీలు



# 2 వేల మంది హజ్ యాత్ర

-మొదటిపేజీ తరువాయి

హజ్ క్యాంపు కార్యాలయం వద్ద యాత్రికుల బస్సును మంత్రి కొల్లు రవీంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి నేడు, రేపు (ఏప్రిల్? 18, 19 తేదీల్లో) రెండు విడతలుగా రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు మక్కా యాత్రకు బయలుదేరనున్నట్లు తెలిపారు. మొదటి విడత హజ్? యాత్రికులు ప్రయాణం ప్రారంభమయ్యింది. మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రం నుంచి 2 వేల మంది హజ్ యాత్రకు వెళ్లనున్నట్లు తెలిపారు. వీరిలో గన్నవరం విమానాశ్రయం నుంచి ఈ నెల 18న 156 మంది, 19న 177 మంది హజ్? వెళ్లనున్నారు. గన్నవరం నుంచి బయల్దేరే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. లక్ష ఆర్థిక సాయం ప్రకటించిందని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి సీహెచ్ శ్రీధర్, ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షబ్లీ పాల్గొన్నారు. ప్రత్యేక వసతులతో శిబిరాలు: హజ్ యాత్రికులకు ఆర్థిక సాయాన్ని అందించేందుకు 6 కోట్ల 40 లక్షల రూపాయల విడుదలకు ప్రభుత్వం అనుమతులిచ్చిందని తెలిపారు. విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు విమానాశ్రయాల నుంచి హజ్ యాత్రకు వెళ్లే రాష్ట్రానికి చెందిన వారికి ప్రత్యేక వసతులతో శిబిరాలు నిర్వహించేందుకు ఈ నిధులు వినియోగించనున్నట్లు చెప్పారు.

'హజ్ యాత్ర కోసం మొదటి సారిగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్? ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పాట్లు చాలా బాగా చేశారు. అన్ని సదుపాయాలు బాగున్నాయి. మేము ఊహించిన



దాని కంటే హజ్? కమిటీ అద్భుతమైన సేవలందించింది. అల్లా దగ్గరకు వెళ్లే మా ప్రయాణం కూటమి ప్రభుత్వ కల్పించిన సౌకర్యాలతో ఎంతో సాఫీగా ఆనందంగా ప్రారంభమయ్యింది.' హజ్? యాత్రికులకు కూటమి సాయం: విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్న యాత్రికుల ఖాతాల్లో రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని జమ చేసినట్లు రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా గతంలోనే తెలిపారు. విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారు ఎక్కువమంది లేకపోవడంతో 2025లో ఎంబార్కేషన్ పాయింట్‌ను కేంద్రం రద్దు చేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుని కేంద్రానికి లేఖ రాయడంతో దానిని పునరుద్ధరించిన సంగతి తెలిసిందే.

# నత్తనడకన దిండి- చించినాడ పనులు

**రాజమండ్రి :** ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ దిండి–చించినాడ గ్రామాల వద్ద వశిష్ట నదీపాయపై నిర్మించిన వంతెన మరమ్మత్తుల పేరుతో భారీవాహనాలను నిషేదించి ఇప్పటికి 8నెలలు పూర్తి కావస్తుంది.. అయినప్పటికీ మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతుండడం ప్రజలకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. అటు పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం జిల్లాలు ఇటు అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో ఉన్న విద్యాసంస్థలకు అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రతీరోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వంతెన మరమ్మత్తులతో అటుగా విద్యార్థులు నడిచి వచ్చి వెళుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఇదే తరహాలో ఉద్యోగులు కూడా అనేక సమస్యలు లేవనెత్తుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు అయితే వర్ణణాతీతం అంటున్నారు.. బస్సు ఎక్కి దిండి వద్ద దిగాల్సి వస్తుందని, మళ్లీ వంతెన పొడవునా నడిచి చించినాడ వెళ్లి అక్కడ బస్సు ఎక్కి వెళ్లాల్సి వస్తోందని, అదేవిధంగా సాయంత్రం తిరిగి ఇళ్లకు వస్తున్నప్పుడు చించినాడ వరకు బస్సులో వచ్చి అక్కడి నుంచి వంతెన పక్క నుంచి నడిచి మళ్లీ దిండి వద్ద బస్సు ఎక్కాల్సి వస్తోందని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.. ఇదే తరహాలో కళాశాల బస్సులు వంతెనకు ఇరువైపులా ఉంచి విద్యార్థులను తరలిస్తున్నాయి. ఈమధ్యలో వంతెన పొడవునా నడుచుకుంటూ వెళ్లడం వల్ల రెండు గంటల సమయం వృథా అవుతుందంటున్నారు విద్యార్థులు.. దీని వల్ల అలసిపోవడం, కాలేజీలకు లేట్ అవ్వడం జరుగుతుందని వివరిస్తున్నారు. ఈప్రభావం చదువుపై పడుతుందంటున్నారు...దిండి – చించినాడ వద్ద 216 జాతీయ రహదారిని కలుపుతూ ఉన్న ఈ వంతెన ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.. కేవలం పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలే కాదు విశాఖపట్నం నుంచి వచ్చిన వారు నర్సాపురం, మచిలీపట్నం, విజయవాడ వెళ్లేవారు ఎక్కువగా ఈ రహదారి ద్వారా ప్రయాణాలు సాగిస్తుంటారు.. ట్రక్కులు, గూడ్స్ వెహికల్స్ కూడా ఈ రోడ్డు ద్వారా ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటాయి.. ఈ వంతెన మమ్మత్తులతో భారీ వాహనాలకు బ్రేక్ వేశామని చెబుతున్నా రాత్రి వేళల్లో అయితే లైట్ మోటారు వెహికల్స్‌కు కూడా అనుమతులు నిలిపివేయడం ప్రజల ఆగ్రహానికి కారణం అవుతుంది..2025 ఆగస్టు 25 నుంచి మరమ్మత్తుల నిమిత్తం ఈ వంతెనపై నిషేధం



విధించారు. అప్పటి నుంచి బస్సులు, లారీలు, ఐషర్ వేన్‌లు ఇలా కొంచెం పెద్ద వాహనాలు ఏవీ రాకుండా నిషేదించారు. కార్లు, ఆటోలు, బైక్‌లకు మాత్రమే వెళ్లేందుకు అవకాశం కల్పించడగా వాటికి కూడా రాత్రివేళల్లో నిలిపివేయడంతో ఈ వంతెనపై ఏ సమయంలో ఎటువంటి ఆటంకం కలుగుతుందో తెలియని ప్రజలు ఈ మార్గంలో ప్రయాణాలు విరమించుకుంటున్నారు.. ఇప్పటివరకు వంతెన బేరింగ్ పనులు చేస్తోన్న సదరు కాంట్రాక్ట్ సంస్థ ఈ పనులను కూడా నత్తనడకన చేస్తుందని విమర్శిస్తున్నారు. మరో నెల రోజులు పైబడి వంతెన మరమ్మత్తులు జరుగుతాయని అధికారులు చెబుతున్నప్పటికీ మరో మూడు నెలల వరకు ఇదే పరిస్థితి కొనసాగేలా ఉందని ప్రజలు పెదవి విరుస్తున్నారువంతెన బేరింగ్ మరమ్మత్తు పనులు నిర్వహించే క్రమంలో వంతెన పిల్లర్ల వద్ద ఉన్న జాయింట్‌పై ఒత్తిడి పడకుండా పైన ఒక తాత్కాలిక ఇనుప వంతెన అమర్చుతున్నారు. ఇది ర్యాంప్ లు కలిగి ఎత్తుగా ఉండడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయంటున్నారు. తాత్కాలిక వంతెన ర్యాంపు ఎక్కించే క్రమంలో కార్లు వేగాన్ని పెంచి వెళ్లడం వల్ల పలు ప్రమాదాలు జరిగాయని చెబుతున్నారు. 2025 ఆగస్టు 25 నుంచి ప్రారంభమైన ఈ మరమ్మత్తు పనులు పొడిగిస్తూ వస్తున్నారు.. ఇప్పటికే మూడు సార్లు వంతెనపై నిషేదాజ్ఞలు పొడిగిస్తూ వచ్చిన సదరు కాంట్రాక్టు సంస్థకు ఇచ్చిన గడువు పూర్తి అయినా ఇప్పటికీ మరమ్మత్తులు పూర్తి చేయలేని దుస్థితి కనిపిస్తోంది. కొన్ని రోజుల్లోనే పూర్తి స్థాయిలో వంతెన మరమ్మత్తులు పూర్తిచేస్తామని చెప్పుకొస్తున్నా అక్కడ పరిస్థితులను బట్టి మరో మూడు నెలలు పాటు కాలయాపన చేసేలా ఉన్నారని ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కిలారు రాజేష్‌కు ఎందుకంత ప్రాధాన్యం

**విజయవాడ :** రాజకీయాలలో అవసరాలు మాత్రమే ఉంటాయి. ఎప్పటికీ అయ్యేది ప్రస్తుతమో అనే సామెత తీరుగానే అవి సాగిపోతుంటాయి. కానీ కొంతమంది వీటికి విరుద్ధంగా ఉంటారు. అవసరాలు కాకుండా ఆత్మీయత అనే ధోరణిలో పని చేస్తుంటారు. నాది అని కాకుండా.. మనది అనే కోణంలో అడుగులు వేస్తుంటారు. స్నేహం కోసం చివరికి తమను తాము కూడా లెక్క చేయరు. అటువంటివారు ఎటువంటి గుర్తింపును కోరుకోరు. ఎక్కడో మూలన ఉండిపోతారు. కానీ వెలుగులోకి వస్తే మాత్రం ఉదయించే సూర్యుడు కంటే ఎక్కువగా ప్రజ్వలిస్తుంటారు. ఈ ఉపమానం ఈ నాయకుడికి నూటికి నూరు శాతం సరిపోతుంది. ఆయన ఎవరు.. ఎందుకింత చర్చ జరుగుతోంది.. అనే ప్రశ్నలకు సమాధానం ఈ కథనం.ఆయన పేరు కిలారు రాజేష్. తెలుగుదేశం పార్టీలో జనరల్ సెక్రెటరీగా నియమితుల య్యారు. సాధారణంగా ఈ స్థాయికి రావాలంటే తెలుగుదేశం పార్టీలో చాలా కష్టపడాలి. చిన్న వయసులోనే ఆయనకు ఈ పదవి రావడం ఒకరకంగా వరమైతే.. ఆయన పడిన కష్టానికి లభించిన గౌరవం. నారా లోకేష్, కిలారు రాజేష్ మధ్య బలమైన స్నేహం ఉంది. వీరిద్దరూ ఒకే స్కూల్లో చదువుకున్నారు. అలా ఏర్పడిన స్నేహం చివరికి రాజకీయాలకు దారితీసింది. రాజకీయాలలో కూడా నాలా లోకేష్ కు నమ్మిన బంటుగా కిలారు రాజేష్ ను ఆవిర్భవించేలా చేసింది. 2012లో తెలుగుదేశం పార్టీలో చేరారు రాజేష్. అప్పటికి ఇంకా తెలుగుదేశం పార్టీ అధికారం లో లేదు. తెలంగాణ ఉద్యమం వల్ల ప్రత్యేకమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఇలాంటి



స్థితిలో పార్టీలో ప్రవేశించిన రాజేష్.. నారా లోకేష్ కు నమ్మిన బంటుగా మారిపోయారు. 2014లో ఏపీలో తెలుగుదేశం అధికారంలోకి రావడంలో రాజేష్ కీలకపాత్ర పోషించారు. ముఖ్యంగా యువతను పార్టీకి దగ్గరగా చేశారు. నారా లోకేష్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కిలారు రాజేష్ కీలకంగా వ్యవహరించారు. 2019లో పార్టీ ఓడిపోయిన తర్వాత రాజేష్ మరింత పట్టుదలతో పనిచేయడం మొదలు పెట్టారు. చంద్రబాబు జైలుకు వెళ్లడం తో లోకేష్ మీద ఒత్తిడి పెరిగిపోయింది.. ఈ నేపథ్యంలో నారా లోకేష్ కు అండగా నిలబడ్డారు రాజేష్. పార్టీ పెద్దలతో మంతనాలు జరిపారు. ఏపీలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు నారా లోకేష్ కు వివరించారు. వైసిపి చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగట్టారు. తెర ముందుకు రాకపోయినప్పటికీ.. తెర వెనుక ఎంత చేయాలో అంతచేశారు రాజేష్. నారా లోకేష్ యువ గళం పేరుతో చేసిన పాదయాత్రకు కర్త కర్మ క్రియ రాజేష్ అంటే అతడి స్థాయి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. 3000 కిలోమీటర్ల పాటు లోకేష్ పాదయాత్ర జరిగితే.. ప్రారంభం నుంచి చివరి వరకు రాజేష్ ఆయన వెంట ఉన్నారు. ప్రజా సమస్యలను గుర్తించడంలో.. ప్రజలకు నారా లోకేష్ ను మరింత చేరువ చేయడంలో రాజేష్ కీలక పాత్ర పోషించారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ రాజేష్ ఎటువంటి పదవిని కోరుకోలేదు. అధికారంలో లేనప్పుడు ఎలా అయితే ఉన్నారో.. ఇప్పుడు కూడా అలానే ఉన్నారు.అతడి నిరాడంబరతను గుర్తించిన పార్టీ సుప్రీమ్ చంద్రబాబు నాయుడు.. జనరల్ సెక్రటరీ పదవితో అతడి సేవలను గుర్తించారు.. దీంతో రాజేష్ సేవలను మరింత ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావించి ఈ పదవి కట్టబెట్టారు. జనరల్ సెక్రెటరీ పదవి వచ్చినప్పటికీ రాజేష్ డౌన్ టు ఎర్త్ లాగానే ఉన్నారు. నారా లోకేష్ కు నమ్మిన బంటు లాగానే సాగుతున్నారు..విలువలు పాటించే వారికి పదవి అవసరం లేదు. పార్టీ మాత్రమే ముఖ్యం అనుకునే వారికి ఎటువంటి హోదా అవసరం లేదు. కొంతమంది ముందు గౌరవం కూడా తగ్గిపోతుంది. పదవి కూడా తన స్థాయి తగ్గించుకుంటుంది. ఎందుకంటే మహోన్నతమైన వ్యక్తిత్వం ముందు మిగతావన్నీ చిన్న ఇసుక రేణువుల మాదిరి లాంటివే కదా.. ఈ ఉపమానం నూటికి నూరు శాతం కాదు కోటి శాతం కిలారు రాజేష్ కు వర్తిస్తుంది.

## మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును ఓడించడం దుర్మార్గం

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని సీఎం అన్నారు. మూడు దశాబ్దాల మహిళా రిజర్వేషన్ కలను ప్రతిపక్ష పార్టీలు చెరిపేశాయని పేర్కొన్న ముఖ్యమంత్రి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవటం మహిళలకు ద్రోహం చేయడమేనని అన్నారు. ఎన్డీఏ పక్షాలతో కలిసి నిరసన ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ..' భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో నిన్నటి రోజు ఓ బ్లాక్ డే. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని సుదీర్ఘ కల సాకారం అవుతుందని భావించాం. పార్లమెంటు, అసెంబ్లీలోనూ 33 శాతం మంది మహిళల్ని ప్రజాప్రతినిధులుగా చూస్తామని అనుకున్నాం. మహిళల్ని గౌరవించటం భారత సంస్కృతి లో భాగం. నిన్న పార్లమెంటులో దీనికి భిన్నంగా జరిగింది. విపక్షాల వైఖరికి నిడదవోలులో ఎన్డీఏ పక్షాలు నిరసన ర్యాలీ నిర్వహించాం.మహిళలంతా బయటకు వచ్చి వారికి నిరసన తెలియాలని పిలుపు ఇస్తున్నాను. దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాని, హోం మంత్రి పార్లమెంటు సాక్షిగా హామీ ఇచ్చారు. 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెప్పారు. ఏపీలో కూడా 50 శాతం మేర సీట్లు పెరుగుతాయి. ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ అజెండా కోసం ఈ దుర్మార్గం చేశాయి. దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ కోసం పోరాడుతున్నాం.దీనిని అడ్డుకోవటం క్షమించరాని నేరం. ఆడబిడ్డలంటే కాంగ్రెస్ నేతత్వంలోని విపక్షాలకు ఇంత చులకనా.?' అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఎన్డీఏ పక్షాలు నిర్వహించిన నిరసన ర్యాలీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

## కేంద్రం ఆదుకుంది.. శనగ రైతులకు ప్రయోజనం కలిగింది

**అమరావతి** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం దఢసంకల్పంతో పనిచేస్తోందని, రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం కలగనీయబోమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులను దష్టిలో ఉంచుకుని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ చూపి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో శనివారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శనగలు, మొక్కజొన్న పంటల పరిస్థితిని సమగ్రంగా వివరించి, రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది రాష్ట్రంలో శనగల సాగు గణనీయంగా పెరిగి, మొత్తం సుమారు 7,13,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైందని తెలిపారు. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తయిందని, మిగిలిన పంటను రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని కేంద్రానికి వివరించారు. అదనంగా 1,78,250 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరారు. మంత్రి విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు తక్షణమే కొనుగోలు చేయడానికి అనుమతి ఇస్తూ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన 68,750 మెట్రిక్ టన్నుల శనగలను కూడా త్వరలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

## ఈ నెల 30వ తేదీ వరకు స్వీయ జనగణన

-మొదటిపేజీ తరువాయి

గణన లేదా ఇతర రకాలైన సర్వేల్లో, ప్రజలు ఎన్యుమరేట్?ల సాయం లేకుండా అధికారిక పోర్టల్ ద్వారానే తమ కుటుంబ వివరాలను నమోదు చేయడాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ అంటారు. ఇది గోప్యతను కాపాడటమే కాకుండా, సమయాన్ని సైతం ఆదా చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

నమోదు ప్రక్రియ: ముందుగా https://se.cen-sus.gov.in అని అధికారిక వెబ్‌సైట్‌ని ఓపెన్ చేసి సందర్శించాలి. ఇక్కడ ఉన్న లాగిన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రం, క్యాప్చాను నమోదు చేసి వెరిఫై చేయాలి. ఆ తర్వాత యజమాని పేరు, ఫోన్ నంబర్, ఈ–మెయిల్ ఐడీ నమోదు చేస్తే ఫోన్‌కు ఆరు అంకెల సందేశం వస్తుంది. వీటిని నమోదు చేసిన అనంతరం ప్రక్రియ అనేది ప్రారంభమవుతుంది. శాటిలైట్ మ్యాప్ కనిపిస్తూనే మీ చిరునామా, పిన్‌కోడ్ నమోదు చేయమని అడుగుతుంది. మీరిచ్చే సమాచారం ఆధారంగా అక్షాంశాలు, రేఖాంశాల వివరాలను తీసుకుని ఆపై మీ ఇంటిని మ్యాపులో నమోదు చేస్తుంది. అనంతరం ప్రశ్నావళి అనేది మొదలవుతుంది.

మీ ఇల్లు మట్టితో నిర్మించారా లేక సిమెంటుతో నిర్మితమైనదా? వీటి గోడల పరిస్థితి ఏ విధంగా ఉంది? అదే విధంగా ప్రస్తుతం మీ ఇల్లు ప్రస్తుతం ఏ స్థితిలో ఉంది. ఇలా దాదాపు 30 ప్రశ్నల వరకు సమాధానాలను ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాకుండా కుటుంబ సభ్యుల పేర్లు, వయసు, వారి వారి విద్యార్హతలు అలా అన్నీ నమోదు చేసుకుని సేవ్ చేసుకుంటూ వెళ్లినట్లయితే చివరకు ప్రివ్యూ చూసుకుని సబ్మిట్ చేయమని అడుగుతుంది. ఆపై సబ్మిట్ చేయగానే ఓ రెఫరెన్స్ నంబర్ వస్తుంది.

దానిని ఆ తర్వాత క్రమంలో ఎన్యుమరేటర్ మన ఇంటికి వచ్చినప్పుడు ఆ నెంబర్? ఇస్తే సరిపోతుంది. మళ్లీ మన వివరాలను వారికి చెప్పాల్సిన అవసరం ఏ మాత్రం ఉండదు. ఈ నెల ఏప్రిల్ 16 నుంచి 30 వరకు స్వీయ లెక్కింపునకు అవకాశం కల్పించినట్లు అధికారులు వెల్లడించగా, పోర్టల్‌లో తెలుగు సహా అన్ని ప్రాంతీయ భాషల్లో వివరాలను నింపేటటువంటి సౌకర్యాలను కల్పించడం విశేషం. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలన్నీ నమోదు చేసుకునే అవకాశం ఉండటం గమనార్హం.

**ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం**

ఏపీలో స్వీయ జన గణనకు ఏప్రిల్ 16వ తేదీ గురువారం నుంచి మొదలై ఈ నెల 30వ తేదీ వరకు ఉండనుందని అధికారులు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇందులో భాగంగా మొదటిసారి డిజిటల్ సాధనాల ద్వారా వివరాలను సేకరించనున్నారు. అందుకే కాబోలు ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కల్పించేందుకు విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. అదే విధంగా స్వీయ గణన చేసుకునేందుకు ఓ క్యూఆర్ కోడ్‌ను సైతం అందుబాటులో ఉంచారు. ఈ కోడ్‌ను స్కాన్ చేసి లేదా అందుకు కేటాయించిన ప్రత్యేక వెబ్ పోర్టల్‌లోకి వెళ్లి వివరాలను నమోదు చేసుకోవచ్చు. అనంతరం 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈ ఐడీ) వస్తుంది. మే 1వ తేదీ నుంచి జన గణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు వారికి ఐడీని చూపించినట్లయితే వారే నమోదు ప్రక్రియను పూర్తి చేస్తారు.

## యువనాయకత్వం...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇటీవల వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కూటమికి నాయకత్వం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ తన వ్యూహాలను క్రమబద్ధంగా అమలు చేస్తూ ముందుకు సాగుతోంది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న పార్టీ జాతీయ ,రాష్ట్ర కమిటీలను తాజాగా ప్రకటించడం ద్వారా కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఈ ప్రక్రియలో నారా లోకేష్ కి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఇప్పటికే గత మహానాడు సమయంలో లోకేష్‌కు ఈ బాధ్యతలు ఇవ్వవచ్చని చర్చలు జరిగినా, ఈసారి మహానాడు ముందుగానే అధికారికంగా ప్రకటించడం గమనార్హం. దీంతో పార్టీ వ్యవహారాలపై లోకేష్‌కు మరింత పట్టు వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఈసారి మహానాడు సమావేశంలో ఆయన కొత్త హోదాలో పాల్గొనడం ద్వారా పార్టీపై తన ప్రభావాన్ని మరింత పెంచుకునే అవకాశముంది.ఇక జూన్ నెలలో టీడీపీ కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకోనుండటం కూడా కీలక అంశంగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ పై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. సరైన సమయం చూసుకుని ఈ మార్పులు చేపట్టే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. పార్టీ కమిటీలలో చేసిన మార్పుల మాదిరిగానే, ప్రభుత్వం లో కూడా కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం కూటమి మంత్రివర్గంలో ఇప్పటికే కొత్తవారికి కొంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, రాబోయే మార్పుల్లో మరింత చురుకుగా పనిచేసే నాయకులను తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రచారం చేయగలిగే నాయకులను ఎంపిక చేయడం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. పనితీరు ఆధారంగా కొంతమంది సీనియర్ మంత్రులకు మార్పులు జరిగే అవకాశమూ ఉన్నట్లు సమాచారం.

# మెరుగైన సేవలతో ప్రయాణికుల మన్ననలు పొందండి

**- ఆర్టీసీ ఉన్నతాధికారులు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 18ప్రయాణికులకు సమయపాలనతో మెరుగైన సేవలు అందించి ప్రయాణికుల మన్ననలు పొందే విధంగా ఆర్టీసీ సిబ్బంది పనిచేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో కడప జోన్ ఈడీ ఎస్టిపి రాఘవ కుమార్,కడప రీజినల్ మేనేజర్ గోపాల్ రెడ్డి పులివెందల డిపోను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందిస్తూ డిపోలో ఎక్కువగా ఫెయిల్యూర్స్ ఉన్నాయని సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణికులకు మంచి సౌకర్యవంతమైన సమయపాలన పాటిస్తూ సురక్షితంగా వారి గమ్యస్థానాలను చేర్చేలా బస్సులు తయారు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎం ప్రేమకుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బడి పిలుస్తోంది కార్యక్రమం పై విద్యార్థుల ర్యాలీ




సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 18

ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను వివరిస్తూ విద్యార్థులచే అవగాహన కార్యక్రమాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్పించాలని, ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థికి కలిగే ప్రభుత్వ ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయప్రకాశ్ రెడ్డి, సూర్యచంద్రారెడ్డి, పద్మనాభ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి రామాంజనేయులు, పవన్ కుమార్, భగీరథమ్మ మరియు శైల శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 18

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 18

సింహాద్రిపురం ఏడు బిళ్ళల బాయి సమీ సమీపం శ్రీ ప్రసన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయం లో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులచేతొలుత స్వామివారికి పంచామృత అభిషేక ప్రత్యేక పూజలు నిర్వ హించారు వేద పండితులు సుబ్రమణ్య శర్మ,సాయికృష్ణ శర్మ, నాగరాజు శర్మ, సాయి హర్ష వర్ధన్ శర్మ, పవన్ కుమార్ ల ఆధ్వర్యం లో గణపతి పూజ పుణ్యాహవచ్నం, కలశ పూజ శ్రీ లక్ష్మీనరసింహ కలదపూజ మహా సప్న కలశ పూజ, గణపతి హోమం, పూర్ణాహుతితో పరి సమాప్తం అయింది. ఈహోమం కార్యక్రమం లో వీర రాఘవరెడ్డి దంపతులు, పరమేశ్వర రెడ్డిదంపతులు, ఓబులరెడ్డి దంపతులు, సుబ్బారెడ్డి దంతులు,ఆలయ కమిటీ ప్రసిడెంట్వేణుగో పాలరెడ్డి, ఆలయ ధర్మ కర్త సూర్యనారాయణరెడ్డి,సభ్యులు పురు షోత్తమ రెడ్డి, జయరామిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, రాజకళ అర్చకులు కామాక్షి మరియు సోమశేఖర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.

## కమల్ అమృత్ వాణి-109 శ్లోకం



**సహనం శ్రేష్ఠబలం నిత్యం కలహానాం నివారకం ।**
**అసహనం తు లోకేషు విభేదాయ నిశ్చితం ॥**

**తాత్పర్యం.సహనం గొప్ప బలం.అది గొడ వలను నివారిస్తుంది.అసహనం విభేదాలను పెంచుతుంది. శాంతంగా స్పందించడం పరిష్కారం. సహనం సంబం ధాలను కాపాడుతుంది.అది మనసుకు స్థిరత్వాన్ని ఇస్తు ంది. సహనశీలి గౌరవాన్ని పొందుతాడు.సహనమే విజయానికి మార్గం.**

**-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

# అందుల ఆశ్రమంలో అన్నదానం



పులివెందుల కదిలించే వార్త అర్బన్ ఏప్రిల్ 18

పులివెందుల పట్టణంలోని కచేరి రోడ్డులో ఉన్న వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైకాపా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి హాజరై అందులకు అన్నాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన ప్రజలకు ఎన్నో సేవలను చేయడం జరిగిందన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదోకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, శ్రీరాములు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

**- ఆదిత్య బిర్లా గార్మెంట్స్ సిబ్బందికి సెక్యూరిటీ కీ ప్రమాదముల పట్ల అవగాహన**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 18

ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారులు పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణ శివారులోని ఆదిత్య బిర్లా గార్మెంట్స్ యందు పనిచేస్తున్న సిబ్బందికి సెక్యూరిటీ సిబ్బందికి మహిళలకు అగ్ని ప్రమాదముల పట్ల అవగాహన కల్పించడం అయినది .పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అక్కడ నుండి సురక్షితంగా ఎలా బయటపడాలో డెమో ద్వారా వివరించడం అయినది. అలాగే గ్యాస్ ఫైర్స్ , ఎలక్ట్రికల్ ఫైర్స్ గురించి వివరించడమైనది .అలాగే పొగ నిండి ఉన్న గదిలో నుండి బయటికి సురక్షితంగా ఎలా రావాలో డెమో ద్వారా చూపించడం అయినది .ఫైర్ ఎక్స్టింగ్ విషర్ గురించి వివరించి అవి ఏ ఏ సందర్భంలో వాడాలో వివరించి ఒక చిన్న ట్రేలో బట్ట ముక్కలు పెట్టి నిప్పు అంటించి ఫైర్ ఎక్స్టింగ్ విసర్ ను ఉపయోగించి అక్కడ ఉన్న మహిళల చేత డెమో ద్వారా చూపించడమైనది .ఈ కార్యక్రమంలో కడప జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి యు. శరత్ బాబు మరియు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ గారు ఇతర అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- దేశభాషలందు తెలుగు లెస్స**

**- ఇండియా నుండి ప్రాతినిధ్యం వహించిన డాక్టర్ కోలా ప్రసాద్**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 18

థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్‌లో ఉన్న ఐఖ్య రాజ్య సమితి భవనం, యునైటెడ్ నేషన్ సెంటర్(యు ఎన్ సి సి) లో జరిగిన అంతర్జాతీయ ఐఖ్య రాజ్య సమితి సదస్సుకు భారతదేశం నుండి దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగాసదస్సులో ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలు, దేశ ఆర్థికాభివృద్ధి, విద్య, వైద్యం, నిరుద్యోగిత, మత సామరస్యం, ప్రభుత్వ పాలసీల విధానాల గురించి ఆయన మాట్లాడారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను అనుసరించి, అన్ని దేశాలు శాంతిని కలిగి ఉండాలని, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ యుద్ధాల వల్ల కలిగిన నిత్యావసర వస్తువుల కొరత, ధరల పెంపు, గ్యాస్ నిలుపుదల, ఇతర నష్టాల గురించి సదస్సులో ప్రసంగించారు.ఈ ఐఖ్య రాజ్య సమితిఅంతర్జాతీయ సదస్సుకు దాదాపు ఈ సమావేశాలకు దాదాపుగా 110 దేశాల నుండి ప్రభుత్వ రాయబారులు, మంత్రులు, అంబాసోడర్లు, కాన్సులేట్ జనరల్స్, ప్రపంచ దేశాల

**సామాజిక సంస్థల ప్రతినిధులు, ఎన్నికల వ్యూహకర్తలు**

ఈ సమావేశాలలో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ ప్రజలుశాంతియుతంగా ఉండాలని, దేశ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ, తనకు సదస్సులో పాల్గొనే అలాంటి అద్భుతమైన అవకాశం దొరకడం తన దేశం ఇచ్చిన సువర్ణ అవకాశం అని ఆయన తెలిపారు , తాను పుట్టిన నేలకు, భారత మాతకు ,శిరస్సు వంచి పాదాభివందనం చేసి, ఐక్య రాజ్య సమితి భవనంలో రెప రెప లాడే మన దేశ జాతీయ జెండాను ఆవిష్కరించి ,తన ప్రసంగాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ ప్రసంగంలో తన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు.జై జవాన్- జై కిసాన్ ,జై హింద్ అని తన ఉపన్యాసాన్ని ఆయన ముగించినట్లు తెలిపారు.

# నీరు జీవం-ప్రతిబొట్టు అమూల్యం.

**- ఎంపీడీవో కొల్లాయమ్మ.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 18

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారముగా స్వచ్ఛ్ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జల హారతి- జల సంరక్షణ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడ మైనదని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్.ఈ. సుధాకర్ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినఎంపీడీవో కుళ్లాయమ్మ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత ప్రధాన సమస్యగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి విలువను గ్రహించి, దానిని సమర్ధవంతంగా వినియోగించుట అత్యవసరమని, ఈ విషయం పట్ల అవగాహన కలిగి, మిగిలిన వారికి అవగాహన కలిగించాలని తెలియజేశారు .గౌరవ అతిథిగా విచ్చేసిన ఈ ఓ ఏ.నాగభూషం రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నీటి ప్రాముఖ్యతను తెలియజేయుటకు జల సంరక్షణ పై అవగాహన పెంపొందించుట లక్ష్యముగా జల హారతి కార్యక్రమం ఏర్పాటు చేసి, సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని, విభిన్న ఉదాహరణల ద్వారా వివరించారు. ఎస్ ఏ -ఎస్ ఏ కోఆర్డినేటర్ డాక్టర్. ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురయ్యే ప్రధాన సమస్యలలో ముఖ్యమైనది నీరు. కావున నీటిపై అవగాహన కలిగి మనము, మనతో పాటు భావితరాలను జాగృతం చేయవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని తెలియజేశారు. అధ్యాపక బృందం, పంచాయతీ సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు .జాతీయ గీతంతో కార్యక్రమం ముగించబడినది.

# తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అగ్నిమాపక అధికారి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్18

అజాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు అయిన శనివారం కడప జిల్లా అగ్నిమాపక అధికారి శరత్ బాబు వేంపల్లికు వచ్చారు. ఈ సందర్భంగా శరత్ బాబు వేంపల్లె అగ్నిమాపక అధికారి శివరాంరెడ్డి, వారి సిబ్బందితో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. కడప జిల్లాలో కడప,ప్రొద్దుటూరు, బద్వేలు, పోరుమామిళ్ల,మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, వేంపల్లి,కమలాపురం కేంద్రాలలో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయని, రాజంపేట అగ్ని మాపక కేంద్రం కూడా తమ పరిధిలోకి వస్తుందని, త్వరలో ముద్దనూరులో నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభిస్తామని శరత్ బాబు తులసి రెడ్డికి వివరించారు.గతంలో గుడిసెలు,వాములు అగ్నికి ఆహుతి కావడం ఎక్కువగా ఉండేదని ఇటీవల కాలంలో అవి తగ్గిపోయాయని, అరటి,మామిడి తదితర తోటలు అగ్నికి ఆహుతి కావడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడం,, నీటిలో మునిగిపోవడం ఇటువంటి సంఘటనలు ఎక్కువయ్యాయని శరత్ బాబు అన్నారు. జిల్లాలో అగ్నిమాపక కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ప్రత్యేకించి వేంపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి శివరాం రెడ్డి, వారి సిబ్బంది సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని,మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. అగ్నిమాపక కేంద్ర శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం తన శాయశక్తుల సహాయం అందిస్తానని తులసి రెడ్డి వారితో అన్నారు.అగ్ని అదుపులో ఉంటే వరం,అదుపు తప్పితే శాపం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశుద్ధి లేదు.



**- టిడిపి వైకాపాలు రాష్ట్ర ద్రోహపు పార్టీలు.**

**- వైకాపా టీడీపీలది విచిత్రబంధం.**

**- ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ.**

**- చంద్రబాబు జగన్ లది లాలూచీ కుస్తీ.**

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 18

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంపై బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆత్మశుద్ధి లేని ఆచారమదియేల, బాండ శుద్ధి లేని పాకమేల, చిత్తశుద్ధి లేని శివ పూజ లేలయా,విశ్వదాభిరామ వినురవేమ అన్న వేమన పద్యం బిజెపిని చూస్తే గుర్తుకొస్తోందని తులసి రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్ల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే డీ లిమిటేషన్ బిల్లుతో కలపకుండా మహిళా బిల్లును విడిగా పెట్టి ఉండేదన్నారు.డిలిమిటేషన్ బిల్లుతో కలిపి పెట్టడం వల్లనే మహిళా బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభించలేదు.నిజంగా బిజెపికి మహిళా రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆ ఒక్క బిల్లును విడిగా పెడితే ఈ రోజే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మహిళా సాధికారతకు ప్రాముఖ్యత ఇస్తోంది. సరోజినీ నాయుడు,అనీ బిసెంట్, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ లాంటి మహిళలు భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు అయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి ప్రతిభాపాటిల్ భారత రాష్ట్రపతిగా, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, శ్రీమతి మీరా కుమార్ లోక్సభ స్పీకర్ అయ్యారు అన్నారు.కాంగ్రెస్ తరపున అనేకమంది మహిళలు గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, రాష్ట్ర మంత్రులుగా వివిధ ప్రభుత్వ హోదాలలో సేవలు అందించి సమర్థవంతంగా పనిచేశారన్నారు. 1993 లోనే 33 సంవత్సరాల క్రితమే స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు,జిల్లా పరిషత్తులు,పురపాలక సంఘాలు,కార్పొరేషన్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. నాణానికి బొమ్మ బొరుసు లాగా బిజెపికి రాష్ట్రంలో చంద్రబాబు జగన్ రెండు రెండు ముఖాల వంటి వారున్నారు. చంద్రబాబుది జగన్ ది విచిత్రబంధం అని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ ఇది వారి ఆట అన్నారు.టిడిపి వైకాపాలది లాలూచీ కుస్తీ అన్నారు. ఓటింగ్ సమయానికి కూడా బిల్లులో అన్ని రాష్ట్రాలకు 50 సీట్లు పెంపు అంశాన్ని చేర్చలేదన్నారు.2011 జనాభా లెక్కల ఆధారంగా సీట్ల పెంపు ఉంటుందని బిల్లులో చేర్చడం జరిగింది.దీనివలన కుటుంబ నియంత్రణ సమర్థవంతంగా నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాలలో లోక్సభ సీట్లు సంఖ్య తగ్గుతుంది. దీనివలన ఆంధ్రప్రదేశ్లో మూడు లోక్సభ సీట్లు,తెలంగాణలో ఒకటి,తమిళనాడులో ఎనిమిది, కేరళలో ఏడు తగ్గుతాయి. టిడిపి, జనసేన, వైకాపా బిల్లుకు అనుకూలంగా ఓటు వేయడం రాష్ట్రానికి,దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేయడమే అవుతుందని తులసి రెడ్డి అన్నారు.

# అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించడానికి అగ్ని భద్రత పరికరాల నిర్వహణ కీలకం.

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 18 అగ్నిమాపక శాఖ వారోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు అగ్నిమాపక కేంద్రాధికారి,బి .శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మరియు వాహనంతో బయలుదేరి వేంపల్లి పట్టణంలోని సాయి రజిత ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ నందు జరిగే ఆయిల్ ఫైర్స్ మరియు వాహనాలలో జరిగే అగ్ని ప్రమాదాల గురించి వాటి వల్ల కలిగే ఆస్తి మరియు ప్రాణ నష్టం గురించి అగ్నిమాపక కేంద్రాఅధికారి వారు పెట్రోల్ బంక్ నందు పనిచేయుచున్న సిబ్బందికి మరియు యజమాన్యం వారికి అవగాహన కల్పించడమైనది పెట్రోల్ బంకుల యందు వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ పెట్రోల్ వాహనం లకు నింపుకునేటప్పుడు అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని అవి జరిగినప్పుడు సిబ్బంది ఎలా ఎదుర్కోవాలని దానిపై డేమో చేసి చూపించడమైనది మరియు శ్రీ సాయి రజిత గ్యాస్ గోడౌన్ నందు వారి సిబ్బందికి చుట్టుపక్కల ప్రజలకు, అగ్నిప్రమాదాలు ఎలా జరుగుతాయి, నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని వాటి గురించి డెమో ద్వారా అవగాహన కల్పించి, కరపత్రాలు పంపించడమైనది ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజర్ మోహన్ మరియు శ్రీ సాయి రజిత గ్యాస్ మేనేజర్ రత్నతేజమరియు అగ్నిమాపక సిబ్బంది హరిబాబు, సాలార్, సురేంద్ర రెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొనడం అయినది.




# జనవాణికి 47 వినతులు తిరుపతి ఎమ్మెల్యే





తిరుపతి కదిలించే వార్త 18 ఏప్రిల్

తిరుపతిలో కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 47 వినతులు వచ్చాయి . ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీటిలో కార్పొరేషన్ కమిషనర్ కు సంబంధించి ఎనిమిది వినతులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పదిహేడు, డిప్యూటీ కమిషనర్ కు సంబంధించి నాలుగు, హెల్త్ ఆఫీసర్ కి సంబంధించి రెండు, ప్లానింగ్ కు సంబంధించి ఒక వినతి అందాయి. అలాగే రెవెన్యూ కు సంబంధించి నాలుగు, కలెక్టర్ కు ఒకటి, టీటీడీకి సంబంధించి మూడు, పోలీసు శాఖకు సంబంధించి, రెండు , డి ఎఫ్ ఓ కు సంబంధించి ఒకటి, డి ఎం హెచ్ ఓ కు సంబంధించి ఒకటి, స్విమ్స్ డైరెక్టర్ కు సంబంధించి ఒకటి, డిఈఓ సంబంధించి ఒకటి, సీఎం ఆర్ ఎఫ్ కు సంబంధించి ఒక వినతి పత్రం అందాయి. తిరుమలలో పార్కింగ్ , ఓవర్ లోడ్ , పొల్యూషన్ పేరుతో తమ వాహనాల్ని సీజ్ చేయడంతో పాటు భారీగా ఫైన్ వేస్తున్నారని తిరుపతి, తిరుమల ట్యాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రతి నెలా మొదటి, మూడవ శనివారం జనవాణి నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రవి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, డీఈ రమణ, డిప్యూటీ తహసిల్దార్ రామచంద్రయ్య, ఎస్పిడిసిఎల్ ఎడి ఆంజనేయులు, ఏఈ ఉమాపతి, మాజీ కార్పొరేటర్ సీకే రేవతి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూగ నోముకు మధుర స్వరం

**- శ్రవణంతో చిన్నారుల భవిష్యత్తుకు వెలుగులు నింపుతున్న టిటిడి**

**- శ్రవణంను పరిశీలించిన టిటిడి జేఈవో (వైద్యం మరియు విద్య) డా. ఎ. శరత్**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 ఏప్రిల్

తిరుపతిలోటిటిడి ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర శ్రవణం సంస్థను టిటిడి జేఈవో (వైద్యం మరియు విద్య) డా. ఎ. శరత్ శనివారం అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల జీవితాల్లో శ్రవణం ద్వారా వస్తున్న మార్పులను ప్రత్యక్షంగా తెలుసుకొని, సేవల మరింత మెరుగుదలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర శ్రవణం, శ్రీ వేంకటేశ్వర బాలమందిరం సంస్థలలో అందిస్తున్న సేవలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని జేఈవో సూచించారు. టిటిడి సమాచార కేంద్రాలు, కల్యాణ మండపాలు, ఎస్వీబీసీ ఛానల్, టిటిడి సోషల్ మీడియా, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మరియు దివ్యాంగుల శాఖలతో సమన్వయం చేసుకుని ప్రచారాన్ని విస్తరించాలని ఆదేశించారు. 2026--2027 విద్యాసంవత్సర ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సెలవులు ముగిసేలోపు పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కోరారు.పిల్లల తల్లులతో మమేకమై మాట్లాడిన జేఈవో, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆహారం అందుతున్నదా, శిక్షణ నాణ్యత ఎలా ఉందో, పిల్లలలో వచ్చిన పురోగతి, సౌకర్యాలపై సంతృప్తి స్థాయి వంటి అంశాలను తెలుసుకున్నారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన తల్లులు శిక్షణపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ, “మూగ నోముతో వచ్చాం... నవ్వు నోముతో వెళ్తున్నాం” అని భావోద్వేగంగా తెలిపారు.ఈ సందర్భంగా తరగతి గదుల్లో ఆధునిక వసతులు, డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయాలని జేఈవో సూచించారు. డే స్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం, శిక్షణ అనంతరం ఆధునిక వినికిడి పరికరాల పంపిణీ, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలపై డిఈవో శ్రీ టి. వెంకట సునీల్కు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్వో డి. ఫణికుమార్ నాయుడు, డిఈవో టి. వెంకట సునీల్, అదనపు ఆరోగ్య అధికారి డా. సునీల్, శ్రవణం ప్రాజెక్ట్ ఏఈవో శ్రీమతి అమ్ములు, ఈఈ మల్లికార్జున ప్రసాద్, ఇతర అధికారులు, శ్రవణం సిబ్బంది పాల్గొన్నారు.

# అలిపిరి మెట్టు మార్గంలో తప్పిపోయిన బాలుడు సురక్షితంగా అప్పగింత

తిరుమల కదిలించే వార్త 18 ఏప్రిల్ తిరుమలలో మెట్ల మార్గంలో తప్పిపోయిన బాలుడుతమిళనాడు రాష్ట్రం చంగల్ పట్టు ప్రాంతానికి చెందిన 12 సంవత్సరాల ఆదర్శ్ అనే బాలుడు అలిపిరి మెట్ల మార్గంలో సుమారు 2500వ మెట్టు వద్ద తప్పిపోయిన విషయం టీటీడీ విజిలెన్స్ కమాండ్ కంట్రోల్ రూమ్కు తెలిసింది.వెంటనే స్పందించిన ఏవీఎస్వోలు సిబ్బందిని అప్రమత్తం చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తిరుమలలోని గ్రాజ-2 ప్రాంతంలో బాలుడు కనిపించినట్లు విజిలెన్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది గుర్తించారు. అనంతరం ఆదర్శ్ను సురక్షితంగా లేపాక్షి సర్కిల్లోని విజిలెన్స్ కార్యాలయానికి తీసుకువచ్చి ఎవీఎస్వో శ్రీ వెంకట శివ కుమార్, శ్రీ కృష్ణయ్య సమక్షంలో అతని బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి బాలుడి బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. తప్పిపోయిన బాలుడిని త్వరితగతిన గుర్తించి సురక్షితంగా అప్పగించిన విజిలెన్స్ సిబ్బందిని టీటీడీ ఉన్నతాధికారులు అభినందించారు.



## కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం ప్రజా అవసరాలు దృష్ట్యా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి ఎప్పుడూ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే పులివర్తి నాని

**- గత వైసిపి ప్రభుత్వ హయాంలో వాగులు, వంకలు, చెరువులు వైసిపి నాయకుల కబ్జాలపరమయ్యాయి.**

**- ప్రభుత్వ రాకతో నీటి సంరక్షణకు సాగునీటి సంఘాల ద్వారా పటిష్టపరిచి భూగర్భ జలాలను పెంచే విధంగా ప్రయత్నం చేస్తుంది. కలెక్టర్**




తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 ఏప్రిల్

తిరుపతి రూరల్ మండలం పేరూరు చెరువు వద్ద “నీటి సంరక్షణకు - సుస్థిర ఆంధ్రకు మార్గం” అనే కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పేరూరు చెరువుకట్ట పైన జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆర్డీవో రామ్మోహన్ స్వయంగా ఎమ్మెల్యే నడుపుతున్న ద్విచక్ర వాహనంలో కలెక్టర్ గారిని ఎక్కించుకుని చెరువుకట్ట పరిసరాలను పరిశీలించారు. చెరువు కట్ట సంరక్షణకు జల వనరుల శాఖ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చిన కలెక్టర్ ,ఎమ్మెల్యేఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా నీటి నిల్వలు పెరిగి.. రానున్నది ఎండాకాలం. ఎమ్మెల్యే 100 రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో చెరువులను , నీటి కుంటలను కాపాడుకుంటూ నీటి వనరులను పెంచుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలసంరక్షణ మనందరి బాధ్యత. - ఎమ్మెల్యే ఆరణి.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 18 ఏప్రిల్ తిరుపతిలో కృష్ణమనాయుడు పుష్కరిణిజల సంరక్షణ మనందరి బాధ్యత అని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం చెన్నారెడ్డి కాలనిలోని కృష్ణమ నాయుడు పుష్కరిణి జలధార - జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి శనివారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జలధార - జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి శనివారం ఒక నినాదంతో ముందుకు వచ్చి ప్రజల్లో శుభ్రతపై చైతన్యం కలిగితున్నామని తెలుప్పారు. ఈ నెల వర్షపు నీటి పరిరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, భూగర్భ జలాల పరిరక్షణ పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నామని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర అదనపు కమిషనర్ శారదా దేవి మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వీటిపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కృష్ణమ నాయుడు పుష్కరిణిలో జలధార - జలహారతి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లును అడ్డుకోవడం ఘోర పాపం

**- పులివెందుల జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్. హరీష్.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 18

లోక్సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం ఘోరపాపమని పులివెందుల జనసేన ఇన్చార్జ్ డాక్టర్. హరీష్ ఖండించారు. హరీష్ మాట్లాడుతూ మహిళా సాధి కారతకు అత్యంత కీలకమైన ఈ బిల్లుకు సరిపడా మెజారిటీ రాకపోవడం మహిళా శక్తికి తీరని అన్యాయమని ఆయన పేర్కొన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలనేది జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయమని, దానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం చారిత్రాత్మకమైన ఈ బిల్లును అడ్డుకున్న పార్టీల తప్పకుండా సమాధానం చెప్పాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్ష పార్టీలు చాలా తప్పు చేశాయన్నారు. అంతేకాకుండా ఈ బిల్లు ఆగిపోయినందుకు సంబరాలు చేసుకోవడం చాలా విడ్డూరమన్నారు. మహిళా సాధికారత కోసం జనసేన పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, భవిష్యత్తులోనైనా ఈ రిజర్వేషన్లు అమలయ్యేలా అందరూ సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన పోలీసులు.

**- ఎస్.ఐ తాహిర్ హుస్సేన్.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 18

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తాహిర్ హుస్సేన్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని రవి రెడ్డి పెట్రోల్ బంకు దగ్గర రికార్డ్స్ సరిగా లేని వాహనాలకు, లైసెన్స్ లేని వ్యక్తులకు, హెల్మెంట్ వాడని వ్యక్తులకు ఫైన్ విధించారు. అనంతరం ఎస్.ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి. హెల్మెట్ అనేది మీ జీవిత భద్రత ఈ హెల్మెట్ వాడకపోవడం వల్ల రోడ్డు యాక్సిడెంట్ రూపంలో ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి. కనుక ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి. లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడపాలి. లైసెన్స్ కానీ, వాహనాల పత్రాలు సరిగా లేకుంటే ఆ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం.

**- పసుపులేటి బ్రహ్మయ్య సేవా సమితి.**

**- ఎన్ పి .రవి శేఖర్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం.**






రాజంపేట కదిలించే వార్త ఏప్రిల్ 18

కువైట్ ఎన్ ఆర్ ఐ ప్రముఖ సేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని పసుపులేటి బ్రహ్మయ్య సేవా సమితి ఆధ్వర్యంలో, ఎన్.ఆర్.ఐ టిడిపి కువైట్ సహకారంతో గల్ఫ్ కౌన్సిలర్ వెంకట్ కోడూరి నేతృత్వంలో ఏప్రిల్ 17న ఆదాన్ హాస్పిటల్‌లో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవా సమితి, నేషనల్ ఫౌండేషన్ సేవా సమితి, సుగువాసి యువసేన, జనం మనం సేవా సమితి, యంగ్ టైగర్ తారక్ సేవా సమితి, ఎన్టీఆర్ పరిటాల ట్రస్ట్ తదితర అనేక సేవా సంస్థలు భాగస్వామ్యంగా నిలుస్తున్నాయి.ఈ మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు, ప్రజలందరినీ రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ పిలుపునిచ్చారు.రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సేవా స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బెజవాడ నాగేష్,సుండు బాలిరెడ్డి, రమేష్ నాయుడు రెడ్డి,శేఖర్ రాయల్ కే, మహబూబ్ బాషా, జీలన్ బాషా, నారాయణమ్మ, అంజలి రాజు తిరుపతి,అంజలి నాయుడు,జి. నరసింహులు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**- వేంపల్లె సి.ఐ నరసింహులు**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 18 ప్రశాంతంగా ఉన్న గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేంపల్లి సి.ఐ నరసింహులు హెచ్చరించారు. జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామిరెడ్డి పల్లి గ్రామంలో ట్రబుల్ మాంగర్లకు, గ్రామం లోని ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పదే పదే నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ, పి.డి యాక్ట్ ప్రయోగిస్తామని సి.ఐ వార్నింగ్ ఇచ్చారు. మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల జోలికి వెళితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామస్తులను అప్రమత్తం చేశారు.సమస్యలేమైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వేంపల్లి సి.ఐ నరసింహులు సూచించారు. గొడవల జోలికి వెళ్లవద్దని , గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమందించాలని కోరారు. గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రత్యేకంగా చెక్కభజన కార్యక్రమాలు చేయాలి

**- బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్. పుటిక వెంకటరమణ**




కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి చెక్కభజన కార్యక్రమాలతో విస్తృత స్థాయిలో నిర్వహించాలని అలాగే యువత ఆకర్షించే విధంగా ఆటలు పోటీలు నిర్వహించాలని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్.పుటిక వెంకటరమణ అన్నారు. శనివారం ఈ సందర్భంగా కడప జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. పుట్టిక వెంకటరమణ ఆధ్వర్యంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ప్రేమ్ కుమార్ హాజరై, రాయలసీమ జోన్ పరిధిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు ప్రత్యేకంగా చెక్కభజన కార్యక్రమాలు, అలాగే యువతను ఆకర్షించే విధంగా కబడ్డీ మరియు వాలీబాల్ఈ సందర్భంగా తిరుపతిలో జరుగుతున్న కార్యక్రమాల మాదిరిగానే కడప జిల్లాలో కూడా క్రీడా పోటీలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సమాజంలో అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి దిశగా కడప జిల్లా సిద్ధమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాయలసీమ ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ రమణయ్య,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీ బత్తల శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కేశవ్,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వంశీ , వెంకటసుబ్బయ్య, ఎస్సీ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ నాగదాసరి ఉదయ్,నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గణేష్,సోషల్ మీడియా కన్వీనర్ మారే హరీష్, ఎస్సీ మోర్చాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమలపై ఆది కన్ను మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష




కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

ఆదాయాన్ని పెంచుకోవడానికి కూటమి ప్రభుత్వం పలు విధాలుగా దోపిడీ చేస్తుంటే జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పరిశ్రమల యొక్క యాజమాన్యాలను బెదిరించి కార్మికుల పేరు చెప్పి దోపిడీ చేస్తున్నారని మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి అంజాద్ భాష పేర్కొన్నారు. శనివారం కడపనగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చే రెండు సంవత్సరాల జరిగినప్పటికీ ఒక్కటి కూడా కొత్త ఫ్యాక్టరీ తేలేదు కానీ ఆదినారాయణ రెడ్డి ఉన్న ఫ్యాక్టరీలలో తన గుండాలను ఉపయోగించి అనేక పరిశ్రమల్లో తనకే రవాణా ఫ్లయాష్ తను చెప్పిన వారికే పరిశ్రమల ఉద్యోగాలు రావాలని చెప్పి పరిశ్రమలను బెదిరిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎర్రగుంట్ల ఉన్న ఐసిఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ 25 రోజుల నుంచి మూతపడింది సిఐ వెంకటేశ్వర్లు కార్మికుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆ ఫ్యాక్టరీ కి పనికి పోవద్దని బెదిరించడం జరిగింది. వచ్చిన కార్మికులను ఫ్యాక్టరీ గేటు వద్దనే ఆదిరెడ్డి మనసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడం జరిగింది. ఫ్యాక్టరీ పనిచేయకుండా రవాణా జరగకుండా అన్ని అడ్డంకులు సృష్టించే తనకు రావాల్సిన పర్సంటేజ్ ని వర్కులను రావాల్సిందే అని యాజమాన్యాన్ని బెదిరించాడు. ఇది పరిశ్రమలకు శాపంగా మారింది. ఈ మధ్యనే కమ్మువారికి పనులు జరుగుతున్నాయి మిగతా వారికి జరగలేదు వీలైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాని బెదిరించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే పనులను అప్పగించాడు. ఈ మధ్యకాలంలోనే అల్ట్రాటెక్ పై ఆది సెగ తన శీర్షికతో కథనాలు వచ్చాయి. జిల్లా అధికారులు ఏమాత్రం స్పందించలేదు.ఎంపి సీఎం రమేష్ కొండాపురం మండలంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు లో పర్సంటేజ్ పై ఆదినారాయణ రెడ్డికే పర్సంటేజ్ పై బేధాభిప్రాయాలు వచ్చాయి దాల్మియా సిమెంట్ యాజమాన్యాన్ని ఆది బెదిరించి లొంగదీసు కుంటున్నారూ.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షఫీ, బసవరాజు, ఇలియాస్ బీహెచ్, రవిచంద్ర, శివప్రసాద్, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో చీకటి రోజు

**- బిజెపి మహిళ నాయకురాలు**




కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

మహిళా బిల్లును పార్లమెంట్లో ప్రతిపక్షాలు అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అని భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీదేవి ,సుష్మ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్టిసి బస్టాండ్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిపక్షాల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు శతాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న మహిళ బిల్లును నేడు ప్రతిపక్షాలు అడ్డుకోవడం సరి కాదని తెలిపారు. ఈ బిల్లు కోసం ఆనాడు దేవే గౌడ, వాజ్పేయి, మన్మోహన్ సింగ్ ల ఆధ్వర్యంలో జరిగినప్పటికీ ప్రతిపక్షాల అడ్డుకోవడము జరిగింది. 33శాతం మహిళా రిజర్వేషన్ మీ పార్టీ వారికి వద్ద మహిళలు ఎప్పుడు అనోదక్కబడి ఉండాలన్నారు. 2029లో సంపూర్ణ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ వచ్చి బిల్లును పాస్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగటి వెంకటసుబ్బారెడ్డి, బీరం సుబ్బారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పవన్ కుమార్, బొమ్మన విజయ్, ప్రవీణ్ కుమార్, లక్ష్మణరావు, ప్రభు కుమార్, లక్ష్మీనారాయణ రెడ్డి టోటల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 38 9 డివిజన్లకు ఇన్చార్జిలు దరఖాస్తుల స్వీకరణ

**- కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య**



కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

కడప నగరం 38,9 డివిజన్లకు ఇన్చార్జిల దరఖాస్తులు స్వీకరించిన కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కడపలో, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య కడప నగరానికి సంబంధించి 38వ డివిజన్ ఇన్‌చార్జ్ పదవులకు పఠాన్ అంజాద్ ఖాన్ (భుట్టో), 9వ డివిజన్ కు చిన్న కుళ్లాయప్ప నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జకరయ్య మాట్లాడుతూ డివిజన్లలో పర్యటించి సమస్యల మీద పోరాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, అక్బర్, రఫీఖ్ ఖాన్, జహూర్ పాల్గొన్నారు.

## ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా ప్రజలకు గులాబీ పూలు పంపిణి

**- కొండా సుబ్బయ్య**



కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

మన కడప జిల్లా వారసత్వ గడపాని కొండ పాలకొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండ సుబ్బయ్య అన్నారు. శనివారము నా ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా కొండ సుబ్బయ్య కడప నగరంలో మొదటిగా నిర్మించిన చర్చి, మస్జిద్, ను సందర్శించి ప్రజలకు పర్యాటక అభిమానులకు గులాబీ పూలు అందజేసి తన అభిమానాన్ని చాటారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కడప నగరంలో కూడా ఎన్నో వారసత్వ సంపదలు ఉన్నాయని మహిళా శక్తి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మినార్లు, అలాగే మన పాత కలెక్టరేట్ లకు ఎంతో చరిత్ర ఉందని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాబోవు వేసవి సెలవులలో విద్యార్థులు మన జిల్లాలో దగ్గర ఉన్న వారసత్వ హెరిటేజ్ ప్రదేశాలు ఒంటిమిట్ట నవాబుల కోట సిద్ధవటం కోట, గండికోట, ప్రదేశాలను తిలకించి వాటి చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా, పర్యాటక అభిమానులు మహబూబ్ బాషా, మస్తాన్, రఫీ, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులకు వరంగా మారిన జాతీయ రహదారి

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ డిమాండ్.**



కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

జాతీయ రహదారి రావడం ఇండస్ట్రియల్ ఏరియాగా ప్రకటించడంతో గోకవరం మండలం లో భూములు అక్రమార్కులకు వరంగా మారిందని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ, వంకలు, చెరువులు, కాలువలు ఒక్కసారిగా మాయమవుతున్నాయని తక్షణమే గత రెండు సంవత్సరాలుగా జరిగిన కబ్జాలపై, వారికి సహకరించిన రెవిన్యూ అధికారులపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం తమ పార్టీ బృందంతో కలిసి ఆయన కబ్జా భూముల పర్యటన చేసి పరిశీలించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జాలను అరికడతామని గొప్పలు పలికిన కూటమి నాయకులు వారే కబ్జాదారులకు అండగా నిలబడడం శోచనీయమ న్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తు వదిలి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని లేనిపక్షంలో ప్రత్యక్షంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ పర్యటనలో జిల్లా కమిటీ సభ్యులు కె. జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, జయరామరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు రోడ్ల సర్కిల్ వద్ద వక్ఫ్ స్థలాన్ని వక్ఫ్ బోర్డు ఆస్తిగా ప్రకటించాలి...

**- నగర అధ్యక్షులు గౌస్ పీర్**



కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

కడప నగరం వీడు రోడ్ల సర్కిల్ వద్ద గల వక్ఫ్ స్థలానికి సంబంధించిన కడప నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెవెన్ రోడ్స్ సర్కిల్ వద్ద గల వక్ఫ్ స్థలానికి సంబంధించిన అర్జీని డి.ఆర్.ఓ కి సమర్పించారు. వీరస్వామి మండీ రోడ్ గుంతలతో నిండిపోయి ఉన్నా, రోడ్డు అనుమతి పొందినప్పటికీ పనులు ప్రారంభించకపోవడం తీవ్ర సమస్యగా ఉందని తెలిపారు. ఈ అర్జీలో, ఆ రోడ్డు వెంటనే నిర్మించాలనీ కోరారు. అలాగే, సెవెన్ రోడ్స్ సర్కిల్ వద్ద గల వక్ఫ్ స్థలాన్ని పెద్ద బోర్డుతో వక్ఫ్ బోర్డ్ ఆస్తిగా ప్రకటించి, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి, శుభ్ర పరిచి, మైనారిటీల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డి.ఆర్.ఓ ని కోరారు.ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, హిందూ ఎండౌమెంట్ ప్రాపర్టీస్ లేదా ప్రజల ఆస్తులపై సమస్య వచ్చినప్పుడు, అన్ని సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ అందరి తరఫున న్యాయాన్ని రక్షించడంలో ముందుంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కడప నగర ఉపాధ్యక్షులు అంజన్ కుమార్, ఫజ్లుల్లా, డివిజన్ ఇన్‌చార్జులు, అన్వర్, సాదిఖ్, హాజీ, ఆరిఫ్, జమీల్, నర్సింహా, హమీదా ఖానం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## హరి ప్రసాద్ ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర ఐక్య కాపునాడు కంబాల వెంకటేశ్వరరావు (కె.వి. రావు)



కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బి. హరిప్రసాద్ ని వారి కార్యాలయంలో ఐక్య కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు కంబాల వెంకటేశ్వరరావు (కెవి రావు) కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరిప్రసాద్ ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..

**- : ప్రతిఒక్కరూ స్వీయగణన నమోదు చేసుకోవాలి**

**- : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :

– భారతదేశ జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమంలో పాల్గొనబోతున్న ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చాలా సులభంగా చేసుకోవచ్చు. ఇందులో భాగంగా శనివారం నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ https://se.census.gov.in వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకుని తమ పేరుతో సహా సంబంధిత అంశాలను పొందుపరిచి అందరికీ స్ఫూర్తినిచ్చారు. – ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ జనగణన 2027లో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కార్యక్రమంను ప్రభుత్వం నిర్ణయించడమైనదన్నారు. ఇందులో తాను కూడా భాగస్వామినై స్వయంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకోవడం జరిగిందన్నారు. ఇదేవిధంగా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగమై స్వీయగణన చేసుకుని ప్రతిఒక్కరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ చేకూరుతాయన్నారు. మొట్టమొదటిసారిగా సెన్సెస్ 2027 కార్యక్రమంలో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగా, సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా https://se.census.gov.in వెబ్సైట్ లో పౌరులందరూ నమోదు చేసుకోవచ్చు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- : ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ**

**- : వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా సోమవారం ఉదయం 8:00 నుండి 11:00 గంటల వరకు పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**- : ప్రజలు సమయ వేళల మార్పును గమనించాలి..**

**- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**

**- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :- వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతి సోమవారం ఉదయం 8:00 నుండి 11:00 గంటల వరకు పిజిఆర్ఎస్ నిర్వహణ ఉంటుందని, ప్రజలు సమయ వేళల మార్పును గమనించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి :– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

– ఈనెల 20వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, మరియు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు సుదూర గ్రామాలు మరియు మండలాల నుండి వస్తున్నందున, ప్రజా భద్రత దృష్ట్యా మరియు వడదెబ్బను నివారించడానికి, ప్రతి సోమవారం ఉదయం 8:00 నుండి 11:00 గంటల వరకు పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సోమవారం ఉదయం 8:00 నుండి 11:00 గంటల వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

## రవికుమార్ కుటుంబానికి అనంత సాహిత్య సాంస్కృతిక సమాఖ్య చేయూత ...

**- రూ.56,000 రూపాయలు ఆర్థిక సహాయం**





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆంధ్రజ్యోతి కల్చరల్ రిపోర్టర్ గొల్ల దాసరి రవికుమార్ కుటుంబానికి అనంత సాహిత్య సాంస్కృతిక సమాఖ్య రూ.56 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి చేయూత ఇచ్చారు. ప్రముఖ సాహితీవేత్త మానవతావేత్త డా.శాంతి నారాయణ, తరిమెల అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ రాధేయ, ప్రజాశక్తి రవిచంద్ర,కొత్తపల్లి సురేష్ ఆధ్వర్యంలో సాహిత్య సాంస్కృతిక, పత్రిక రంగాలకు చెందినటువంటి పలువురు కళ్యాణదుర్గం రోడ్డులోని రవికుమార్ నివాసానికి వెళ్లి శనివారం నాడు రవికుమార్ కుటుంబ సభ్యులకు ఈ మొత్తాన్ని అందజేశారు. అంతేకాకుండా రవికుమార్ ఇద్దరు ఆడబిడ్డలను చదివించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు. కుటుంబానికి సాహిత్య సాంస్కృతిక సమాఖ్య మరియు పత్రికా రంగం తోడుగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ శాస్త్రి, మధురశ్రీ, కొత్తపల్లి సురేష్, అడవాల శేషగిరి రాయుడు, డా.జెన్నే ఆనంద్, సీనియర్ పాత్రికేయులు మార్కండేయులు, ఏమినేని రవిచంద్ర, పయ్యావుల ప్రవీణ్, జంబుల రమేష్ రెడ్డి, అనంత సీమ దేవిడ్, సందనం రవికుమార్, పరంధామా, గోపాల్, ఆంధ్రజ్యోతి కృష్ణ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## రాజీవ్ కాలనీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక పర్యటన

**- తెల్లవారుజామున 6 గంటలకే కాలనీలో పర్యటన**

**- రోడ్లు, పారిశుద్ధ్యం, చెత్తసేకరణ, తాగునీటి సరఫరా పరిశీలించిన ఎమ్మెల్యే**

**- పలువురు కార్యకర్తల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- తమ ఇళ్లకు ఎమ్మెల్యే స్వయంగా రావడంపై కార్యకర్తల కుటుంబాల్లో సంతోషం**







**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి తెల్లవారుజామున ఆకస్మిక పర్యటనలు చేశారు. శనివారం ఉదయం 6గంటలకే రాజీవ్ కాలనీ సందర్శించారు. అధికారులు, సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కాలనీ మొత్తం తిరిగారు. రోడ్లు, పారిశుద్ధ్యం, ఇంటింటి చెత్త సేకరణ, తాగునీటి సరఫరా వంటి వాటి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సక్రమంగా వస్తోందా.. ఇంటింటా చెత్తను సేకరిస్తున్నారా.. కాల్వలను శుభ్రం చేస్తున్నారా వంటి వాటి గురించి ఆరా తీశారు. అలాగే సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మీ సమస్యలపై స్పందిస్తున్నారా.. వారి పని తీరు ఎలా ఉందన్నది కూడా తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి పలువురు కార్యకర్తల ఇళ్లకు వెళ్లారు. ముందుస్తు సమాచారం లేకుండా అలా నేరుగా వారి ఇళ్లకు ఎమ్మెల్యే వెళ్లటంపై కార్యకర్తలతో పాటు వారి కుటుంబసభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారితో కాఫీ తాగుతూ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాటమయ్య అనే కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలకు దగ్గరగా ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఎమ్మెల్యే ఇలా కార్యకర్తల ఇళ్లకు రావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

## నేషనల్ పార్కులో నీటి వనరులు మెరుగు పరిచేలా చర్యలు

**- జలధార-జలహారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జలధార-జలహారతి**

**- చెక్ డ్యాం వద్ద గంగ పూజ, ఇంకుడు గుంతల తవ్వకాలు ప్రారంభం**

**- పార్కులో పని చేసే సిబ్బంది, కార్మికులతో అల్పాహారం చేసిన ఎమ్మెల్యే**





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**

అనంతపురం నేషనల్ పార్క్ లో నీటి వనరులు మెరుగుపరిచే విధంగా పనులు చేపడుతున్నట్లు.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ఇవాళ అనంతపురం నేషనల్ పార్క్ లో పర్యటించారు. ఈ వారం జలధార– జల హారతి పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, ఏపీఓతో పాటు ఇతర అధికారులు, టిడిపి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా చెక్ డ్యామ్ వద్ద గంగపూజ నిర్వహించారు. ఆ తర్వాత నేషనల్ పార్క్ మొత్తం ఆయన పరిశీలించారు. చెక్ డ్యాం పటిష్టత ఎలా ఉందన్నది ఆరా తీశారు. చెక్ డ్యామ్ లీకేజీలు, కట్టపై కంపచెట్లు పెరిగిన అంశాన్ని గుర్తించి.. వెంటనే వీటన్నింటిని తొలగించాలని ఆదేశించారు. వర్షపు నీటిని ఎక్కడెక్కడ నిలువు చేయొచ్చు, బోర్లు రీఛార్జ్ అయ్యే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టవచ్చున్నది ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు, నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నేషనల్ పార్క్ లో పనిచేసే కార్మికులు, సిబ్బందితో కలిసి ఆయన అల్పాహారం తిన్నారు. కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువుల గురించి ఆరా తీస్తూ.. వారిని బాగా చదివించాలని సూచించారు. గతంలో కూడా ఎమ్మెల్యే పార్కుకు వచ్చిన సమయంలో తమతో అల్పాహారం విందు చేశారని.. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా ఇలా చేయలేదని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేషనల్ పార్కులో చెక్ డాం లీకేజీలు గత కొన్నేళ్లుగా ఉన్నాయని.. వీటిని ఎవరు పట్టించుకోలేదన్నారు. జలధార కార్యక్రమంలో భాగంగా వీటిని మరమ్మతులు చేస్తామన్నారు. అలాగే కట్టను పటిష్టం చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పార్కులో బోర్లు రీఛార్జ్ కోసం ఇంకుడు గుంతలు తవ్విస్తున్నట్లు చెప్పారు. వీటన్నింటికీ సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. గతంలో రూ.2.60 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఇది కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగినప్పటికీ కొందరు వ్యకులు ఇక్కడ పర్యావరణం దెబ్బతింటుందని ఫిర్యాదు చేశారన్నారు. వారికి నేషనల్ పార్కును అభివృద్ధి చేయడం ఇష్టం లేనట్టు ఉందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు త్వరలోనే ఈ పనులు ఎలా చేపట్టాలన్నది అధికారులతో కలిసి నిర్ణయిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## జనగణనపై శిక్షణ కార్యక్రమం..

**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**

– ఆత్మకూరు పట్టణంలోని ఉన్నత పాఠశాలలో సెన్సెస్ 2027 లో భాగంగా శనివారం జనగణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల పాల్గొన్నారు. ఈనెల 18 నుంచి జనగణన–2027పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఆత్మకూరు మండలానికి చెందిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ఈ శిక్షణా కార్యక్రమాన్ని జాగ్రత్తగా విని ఉపయోగించుకోవాలన్నారు. జనగణన కార్యక్రమం సజావుగా చేపట్టేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ 'స్వీయ గణన' (Self-Enumeration) చేసుకోవాలన్నారు.



# ఉరవకొండలో ...మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

**- మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన చేసిన గుంతకల్లు, అనంతపురం మహిళా డీఎస్పీలు**

**- స్త్రీరక్ష పోర్టల్ , శక్తి యాప్ సేవలు మరియు మహిళా రక్షణ చట్టాలపై అవగాహన**

**- స్త్రీరక్ష పోర్టల్ ద్వారా ఇంటి నుండీ బయటికెళ్లకుండా నెమ్మదిగా ఇంట్లోనే ఉంటూ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని పిలుపు**





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**
ఉరవకొండ పట్టణంలోని దేవాంగ కళ్యాణమండపంలో మహిళలు, బాలికల భద్రతపై శనివారం వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్, అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా సమక్షంలో సీఐలు మహనంది, రాజు, వెంకటేశ్వర్లు మరియు ఎస్సైలు, సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీలు మాట్లాడుతూ మహిళా భద్రతకు ప్రభుత్వం మరియు పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం "శక్తి యాప్" ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్‌లో బటన్ నొక్కగానే పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను రక్షిస్తారని వివరించారు. జిల్లాలో ఎస్పీ నేతృత్వంలో మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేశారన్నారు. క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ గారు మహిళల భద్రతను బలోపేతం చేయాలనే సంకల్పంతో స్త్రీరక్ష పోర్టల్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటా మహిళలు, చిన్నారుల సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు పని చేస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్ వెళ్లకుండా ఇంటి నుండే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం పొందడమే స్త్రీరక్ష పోర్టల్ ఉద్దేశ్యమన్నారు. ఒకవైపు స్త్రీరక్ష పోర్టల్ ... మరోవైపు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# మీ మొబైల్ మీ ఇంటికి కార్యక్రమం ద్వారా రూ. 1.60 కోట్లు విలువచేసే 804 ఫోన్లు బాధితులకు అందజేసిన అనంత పోలీసులు

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు బాధితుల ఇంటికే వెళ్లి అందజేసిన సంబంధిత సి.ఐ లు/ ఎస్సైలు ఉ విలేజ్ పోలీస్ ఆఫీసర్లు**





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**



మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నామనే బాధలు నుండీ బాధితులకు ఊరట... మిస్ అయిన ఫోన్ నేరుగా ఇంటికే పోలీసులు చేర్చడంతో అవధుల్లేని ఆనందంతో బాధితులు జిల్లా ఎస్పీ గారి నేతృత్వంలో జిల్లా పోలీస్ చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి మరియు పోలీసులకు ప్రశంసల వెల్లువ జిల్లాలో ఇప్పటివరకు చాట్ బాట్ మరియు మీ మొబైల్ మీ ఇంటికి కార్యక్రమాల ద్వారా రూ. 27.75 కోట్ల విలువ చేసే మొత్తం 14,421 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేసిన అనంత పోలీస్ అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్ రికవరీ కార్యక్రమం విశేష ఫలితాలను సాధిస్తూ కొనసాగుతోంది. ఈ రోజు నిర్వహించిన "మీ మొబైల్ మీ ఇంటికిలి "కార్యక్రమం ద్వారా సుమారు రూ. 1.60 కోట్ల విలువైన 804 మొబైల్ ఫోన్లు బాధితుల ఇళ్లకు వెళ్లి పోలీసులు అందజేశారు. సంబంధిత సి.ఐ లు, ఎస్సైలు మరియు విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ఈరోజు ఆయా గ్రామాలకు వెళ్లి బాధితులకు పోగొట్టుకున్న ఫోన్లను చేర్చారు. ఈరోజు అందజేసిన వాటితో కలిపి ఇప్పటివరకు మొత్తం 14,421 మొబైల్ ఫోన్లు (సుమారు రూ. 27.75 కోట్ల విలువ ) విజయవంతంగా రికవరీ చేశారు. వీటన్నింటినీ బాధితులకు అందజేశారు. ఈ ప్రయాణం మార్చి 21, 2022 న జరిగిన మొదటి ప్రెస్ మీట్‌తో ప్రారంభమై, అప్పట్లో 131 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలు సులభంగా ఫిర్యాదు చేయడానికి అనంతపురం జిల్లా పోలీసులు చాట్‌బాట్ సేవను ప్రారంభించగా, కేంద్ర ప్రభుత్వం జజు×= పోర్టల్ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండు వేదికల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30,120 ఫిర్యాదులు అందాయి.

**ఆ ఫిర్యాదులలో భాగంగాలి :**

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి రూ.27.75 కోట్ల విలువచేసే 14,421 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి అందజేయడం జరిగిందిఇతర రాష్ట్రాల నుంచి 1,185 మొబైల్ ఫోన్లు (20 రాష్ట్రాలు) స్వాధీనం చేసుకున్నారురాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి 2,833 మొబైల్ ఫోన్లు (18 జిల్లాలు) రికవరీ చేశారురికవరీ చేసిన మొబైల్ ఫోన్ల విలువ రూ. 499 నుంచి రూ. 1,41,000 వరకు ఉంది.

**ప్రస్తుతం పంపిణీ చేసిన 804 మొబైల్ ఫోన్లలోలి :**

అనంతపురం జిల్లా నుంచి: 760 ఫోన్లుఇతర జిల్లాల నుంచి: 38 ఫోన్లుఇతర రాష్ట్రాల నుంచి: 6 ఫోన్లుఈ రికవరీ చర్యలు జిల్లా, రాష్ట్ర సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఆధునిక సాంకేతికత వినియోగంతో పాటు సమన్వయంతో పనిచేసిన పోలీస్ సిబ్బంది కృషి వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయి.మొబైల్ ఫోన్ కొనుగోలు విషయంలో ప్రజలకు ముఖ్య సూచనలు :RTC బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రుల వద్ద తెలియని వ్యక్తుల నుంచి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయవద్దుల్, బాక్స్ లేకుండా పాత మొబైల్ ఫోన్లు కొనకండిపాత ఫోన్ కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా ా×వీ పెట్టి పనిచేస్తుందో లేదో పరీక్షించండి మొబైల్ షాప్ యజమానులు అనుమానాస్పద వ్యక్తులు ఫోన్లు అమ్మడానికి వస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి



# జనగణన పరిపూర్ణంగా చేపట్టాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**





అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :
– భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జనగణన–2027 ప్రక్రియలో భాగంగా జనగణన పరిపూర్ణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దవడుగూరు మండలంలోని గుత్తి వద్దనున్న గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జనగణన–2027పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 18, 19, 20వ తేదీలలో మూడు రోజుల పాటు జనగణన–2027పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తుండగా, పెద్దవడుగూరు మండలానికి చెందిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు ఈ శిక్షణా కార్యక్రమాన్ని జాగ్రత్తగా విని ఉపయోగించుకోవాలని, జనగణనకు వెళ్లేటప్పుడు ప్రజల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణంగా చేపట్టాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా జనగణన చేపట్టేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని అన్ని విధాలా ఉపయోగించుకోవాలన్నారు. ఇందులోభాగంగా స్వీయ గణన కోసం చేపట్టిన 15 రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థులకు కూడా స్వీయ గణనపై అవగాహన కల్పించడం చేయాలని, ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి, గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివారం ముదిగుబ్బలో మంత్రి సత్యకుమార్ పర్యటన

## ముదిగుబ్బ మండలంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన



బుదనంపల్లి గ్రామంలో నిర్వహించే వీబీజీ––రామ్‌జీ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ముదిగుబ్బ, కదిలించే వార్త, ఏప్రిల్ 18:–– రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఆదివారం ముదిగుబ్బ మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు వివరించింది. ఆదివారం ఉదయం 8:00 గంటలకు ముదిగుబ్బ మండలం, బుదనంపల్లి గ్రామంలోని చింతకుంట చెరువు వద్ద ఏర్పాటు చేసిన M;J--s yŽTJ (VBG -- RamG) కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు స్థానిక వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది

# సి-సెక్షన్ల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు జిల్లాలో అనవసర సిజేరియన్ (సి–సెక్షన్) ప్రసవాలను తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సి–సెక్షన్ ఆడిట్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022–23లో ప్రైవేట్ ఆసుపత్రులలో సి–సెక్షన్ రేటు 48.42% ఉండగా, 2025–26 నాటికి అది 52.67%కి పెరగడంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సూచించిన 10–15% కంటే చాలా ఎక్కువని పేర్కొన్నారు.వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో తప్ప, కేవలం సౌకర్యం కోసం సి–సెక్షన్లు చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి సి–సెక్షన్‌కు సరైన కారణాలను రికార్డుల్లో నమోదు చేయడం తప్పనిసరి.ఎమర్జెన్సీ లేని సందర్భాల్లో సి–సెక్షన్ చేయాల్సి వస్తే సీనియర్ ప్రసూతి వైద్యుల రెండో అభిప్రాయం తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సి–సెక్షన్ రేటు సుమారు 20% లోపు ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా సాధారణ ప్రసవాల (చీశీతీఝశ్రీ ణవశ్రీఱజవతీఎ) వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు.గర్భిణీలకు పార్టోగ్రాఫ్ వంటి సాధనాల ద్వారా ప్రసవ సమయంలో నిరం తరం పర్యవేక్షిస్తూ, వారికి సాధారణ ప్రసవంపై భరోసా కల్పించాలని వైద్యులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఫైరోజా బేగం,డిసిహెచ్ఎస్ మధుసూదన్,జిల్లా సమన్వయకర్త డా. శ్రీదేవి,డిప్యూటీ డిఎంహెచ్ఓ భాగ్యలక్ష్మి,డా.నాగేంద్ర నాయక్,డా. సునీల్, ఎఫ్‌డిపి ప్రోగ్రమ్ అధికారి డా.పద్మజ, ఱజుమీ సుబ్రహ్మణ్యం, అధికారులు మరియు వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధర్మవరం చేనేతకు అంతర్జాతీయ ఖ్యాతి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



ధర్మవరం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :
చైనాలోని బీజింగ్, గ్యాంగ్జూ నగరాల్లో జరిగిన 'వసంతమేళా–2026'లో ధర్మవరం చేనేత మగ్గాన్ని ప్రదర్శించి, మన పనితనానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన జాతీయ అవార్డు గ్రహీత, డిజైనర్ జూజారే నాగరాజును జిల్లా కలెక్టర్ శనివారం ఘనంగా సత్కరించారు.నాగరాజు నివాసానికి వెళ్లిన కలెక్టర్, ఆయనను శాలువా మరియు బొకేతో గౌరవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మరుగున పడుతున్న చేనేత రంగానికి నాగరాజు వంటి కళాకారులు ప్రాణం పోస్తున్నారని, వారి కృషి వల్ల సత్యసాయి జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. అనంతరం మగ్గంపై డిజైనింగ్ చేసే విధానం, గ్రాఫ్ తయారీ, ప్రింటింగ్ తదితర సాంకేతిక అంశాలను కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం పట్టు చీరల విశిష్టతను నాగరాజు కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి,వెంకటరమణయ్య మున్సిపల్ కమిషనర్ ,తహసీల్దార్ సురేష్,చేనేత విభాగం నేతలు పరిసే సుధాకర్, కమతం కాటమయ్య, చేనేత అధికారులు సుబ్బానాయుడు, శీనా నాయక్, మరియు రెవెన్యూ సిబ్బంది, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్‌బీఎస్‌కే -- డీఈఐసీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురము






**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 18**




:– మిషన్ వాత్సల్య –– పిల్లల సంరక్షణ సంస్థలు మరియు దత్తత సంస్థలలో పిల్లల స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహణ– అనంతపురము జిల్లాలోని బాల సదనం మరియు శిశు గృహాలను సందర్శించి, అక్కడ నివసిస్తున్న పిల్లలకు డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ టీమ్ ద్వారా సమగ్ర ఆరోగ్య పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది.– ఈ కార్యక్రమం ఇన్‌చార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి మరియు ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ అధికారి డాక్టర్ ఎస్.బి. విష్ణుమూర్తి పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించ బడింది.– ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ టీమ్కి చెందిన సభ్యులు పాల్గొన్నారు: డీఈఐసీ మేనేజర్ శ్రీమతి డి. రజిత, శిశు వైద్య నిపుణులు డాక్టర్ సాజియా, దంత వైద్య నిపుణులు డాక్టర్ ముత్యాలమ్మ, శిశు మరియు క్లినికల్ మానసిక నిపుణులు శ్రీ సుందరరావు సిరిగిరి,శ్రవణ నిపుణులు శ్రీమతి పి. గీత,ప్రత్యేక విద్యా ఉపాధ్యాయురాలు శ్రీమతి టి. చంద్రకళ,భౌతిక చికిత్స నిపుణురాలు శ్రీమతి ఎస్. దరీషా, సామాజిక కార్యకర్త శ్రీమతి పి. రాజేశ్వరి,ప్రయోగశాల సాంకేతిక నిపుణురాలు శ్రీమతి ఎం. సురక్షిత,స్టాఫ్ నర్సులు ఎం. దివ్య, శ్రీమతి మౌనిక,పై బృందం కలిసి బాల సదనం మరియు శిశు గృహాలలో ఉన్న 21 పిల్లలందరికీ సమగ్రంగా ఆరోగ్య పరిశీలన నిర్వహించారు. స్క్రీనింగ్ సమయంలో గుర్తించిన ఆరోగ్య మరియు అభివృద్ధి సమస్యలున్న పిల్లలను తదుపరి చికిత్స మరియు ప్రత్యేక సేవల కోసం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఓ.పి నెంబర్ 99 కి సూచించడం జరిగింది.– ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి బాలల సంరక్షణ అధికారి శ్రీ మల్లికార్జున,బాల సదనం మరియు శిశు గృహ సిబ్బంది అందరూ పూర్తి సహకారం అందించారు.

# గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలి

- : జలధారలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- : పెద్దవడుగురు మండలంలో విస్తృతంగా పర్యటించి.. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, జలధార - జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..





**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**
– పెద్దవడుగురు మండల కేంద్రంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా, ఇందులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, తదితరులు పాల్గొన్నారు. ఈనెల జలధార – జలహారతి థీమ్ తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.– ఇందులోభాగంగా ముందుగా మండల కేంద్రంలోని సచివాలయం వద్ద వేసవి నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పెద్దవంక వద్ద జలధార – జలహారతి కార్యమాన్ని భూమి పూజ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగింది. తదనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఇంకుడుగుంతకు భూమి పూజ చేసి, అక్కడే ఏర్పాటు చేసిన రూట్ ఆఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జెసి.దివాకర్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనకు తాగడానికి మరియు సాగుకు నీరు అత్యంత ముఖ్యమన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలన్నారు. జలధారలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. యాడికి మండలానికి సీఎం రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి గారి ఆదేశం ప్రకారం, మన గ్రామంలో కురిసిన ప్రతి వర్షపు చుక్కను గ్రామంలోనే భూమిలోకి ఇంకేలా చూడాలన్నారు. నీటిని నిల్వ చేసేందుకు ట్యాంకులు, కుంటలు మరియు కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. తక్కువ నీటితో (పిఎండిఎస్ పద్ధతి) పంటసాగు చేయవచ్చని, జిల్లాలో సుమారు 3 లక్షల హెక్టార్ల కంటే ఎక్కువ పంట వర్షంపైనే ఆధారపడి ఉంటుందని, పిఎండిఎస్ (ాతీవ-వీశీఅంశీశీఅ ఇతీప వాశీషఱఅస్త్ర) ద్వారా విత్తనాలకు జీవామృతం, ఘన జీవామృతంతో కోటింగ్ ఇచ్చి నాటడం ద్వారా తక్కువ వర్షపాతంతో కూడా పంటలు పండుతాయన్నారు. హాఫ్ మూన్ మోడల్ పద్ధతి ద్వారా తక్కువ నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు. జలధార కింద 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేశామని, మన దగ్గర పడిన వర్షం నీటిని వీలయినంత వరకు నిల్వ పెంచాలని, వాటర్ కన్జర్వేషన్ వర్క్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బత్తాయి, దానిమ్మ వంటి ఉద్యానవన పంటలు పండించే రైతులు ఏపిఎంఐపి ద్వారా ప్రయోజనం పొందవచ్చని, మైక్రో ఇరిగేషన్ పద్ధతులను పాటించే రైతులకు 90 శాతం సబ్సిడీ పొందే అవకాశం ఉందన్నారు. జిల్లాలో గత ఐదారు రోజుల నుండి పోషణ్ పక్వాడ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా ప్రతి మహిళకు మరియు చిన్న పిల్లలకు సరైన పోషకాహారం అందేలా చూడాలని పేర్కొన్నారు. రాబోయే 10-15 రోజుల్లో అంగన్వాడీ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పోషకాహారంపై అవగాహన కల్పించాలని కోరారు. కేవలం పేదరికం వల్లనే కాకుండా, ఆర్థికంగా బాగున్న కుటుంబాల్లో కూడా పిల్లలు జంక్ ఫుడ్ (లేస్ వంటివి) తినడం వల్ల సరైన పోషకాహారం అందడం లేదని, కాబట్టి ప్రతి ఇంట్లో పిల్లల ఆరోగ్యంపై అవగాహన ఉండాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు మరియు బరువును 10వ తేదీ లోపు నమోదు చేయాలని, ఇందులో ఎటువంటి తప్పులు ఉండకూడదని, డేటాను తప్పుగా నమోదు చేసిన వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, పిల్లల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అంగన్వాడీ సిబ్బంది, ఐసిడిఎస్ మరియు ఇతర శాఖలన్నీ కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. జలధార, జలహారతి వంటి కార్యక్రమాల్లో రైతులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలన్నారు.– ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు మాట్లాడుతూ పీఎం నరేంద్రమోదీ వికసిత భారత్, సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా జలధార – జలహారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. డిపిఓ నాగరాజునాయుడు మాట్లాడుతూ భూగర్భజలాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, నీటి సంరక్షణ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. డ్వామా పిడి సలీమ్ భాష మాట్లాడుతూ గౌరవ సీఎం తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో జలధార కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఉన్న వనరులను అన్నింటినీ, వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు అన్ని గ్రామాల్లో పనులు గుర్తిస్తున్నామన్నారు. కుంటలు, చెరువుల్లో కంపలు, పూడిక తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, సప్లయ్ చానల్స్ శుభ్రం చేసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకంలో మనమందరం భాగస్వాములై వేజ్ జనరేట్ చేయాలన్నారు. పనుల గుర్తింపు ప్రణాళిక జరుగుతోందని, సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని, మంజూరు తీసుకుని 80 రోజుల పాటు పనులన్నీ పూర్తి చేయాలన్నారు. పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చివరగా నీటి సంరక్షణకు కట్టుబడి ఉంటానని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు.– ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శశిరేఖ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, ఎంపిపి శ్రీదేవి, తహసీల్దార్ ఉషారాణి, ఎంపిడిఓ, ఏపిడి, సిడిపిఓ, నాయకులు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచండి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**
కలెక్టరేట్ లోని వీడియో కన్ఫారెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం వివిధ ప్రభుత్వ పథకాలు మరియు పరిపాలనాంశాలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉపాధి హామీ, గృహనిర్మాణం మరియు తాగునీటి సరఫరాపై కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో జనగణన ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణను ఏప్రిల్ 25లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 16 నుండి 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' ప్రక్రియ ప్రారంభమైందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో ఉపాధి హామీ పనుల లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా ప్రతి మండలం నుండి కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా సగటు 47.23 శాతంగా ఉందని, దీనిని మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సోలార్ విద్యుత్ పథకం కింద రిజిస్ట్రేషన్లను పెంచి, అర్హులైన వారందరికీ సబ్సిడీ అందేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వాట్సాప్ గవర్నెన్స్ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ విజయసారధి,ఆర్డీఓలు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 'జలధార-జలహారతి' కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్







**ధర్మవరం కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**
స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర 'సాసా' (ూూూూ) కార్యక్రమాల్లో భాగంగా శనివారం ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని ధర్మవరం చెరువు వద్ద లి'జలధార-జలహారతి'లి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి అధ్యక్షత వహించారు. ఈ నెల మూడవ శనివారం థీమ్ 'జలధార-జలహారతి'గా ప్రభుత్వం నిర్ణయించిందని, చెరువులకు వచ్చే వాగులను పునరుద్ధరించడం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలమట్టాలను పెంచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ గారు వివరించారు.ధర్మవరం చెరువును గ్రీన్ కవర్ ప్రోగ్రామ్ కింద పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అమరావతి నుండి వచ్చిన నిపుణుల బృందంతో సర్వే నిర్వహించి, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (DPR) సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని, పట్టణ పరిశుభ్రతలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, వెంకటరమణయ్య మున్సిపల్ కమిషనర్ ,సురేంద్రనాథ్ రెడ్డి (ఈఈ, ఇరిగేషన్),తహసీల్దార్ సురేష్, రేనాటి శ్రీనివాసులు సాగునీటి సంఘం అధ్యక్షులు, లక్ష్మీదేవమ్మ సాగునీటి వైస్ ఛైర్మన్, కమతం కాటమయ్య (డైరెక్టర్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ), గొట్లూరు చంద్ర (బీజేపీ మండల కన్వీనర్), పరిసె సుధాకర్ (టిడిపి టౌన్ కన్వీనర్) తో పాటు ప్రజా ప్రతినిధులు, సాగునీటి సంఘం సభ్యులు, రైతులు, మత్స్యకారులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (SASA) కార్యక్రమం ఘనంగా నిర్వహణ

- "జలధార -- జలహారతి" థీమ్తో నీటి సంరక్షణపై అవగాహన
- స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్, భవాని రవి కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు







**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించే ప్రతిష్టాత్మకమైన '»SASA (స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర)" కార్యక్రమం అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న నీరు ప్రగతి వనం పార్కు నందు ఈ రోజు ఘనంగా నిర్వహించడ్డమైనది. ఈ కార్యక్రమం "జలధార -- జలహారతి" అనే ప్రాధాన్యమైన ఇతివృత్తంతో జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్, భవాని రవి కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ రాజశేఖర్ ఇన్చార్జ్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ నీరు ప్రగతి వనం పార్కు లో ఉన్న ఇంకుడు గుంతలను పరిశీలించారు మరియు ఆదేవిదంగా నగరంలోని అన్నీ పార్కు లలోని ఇంకుడు గుంతలు పనిచేసేలా పర్యవేక్షించు కోవాలని కోరడమైనది. తదుపరి ూజు,రాజశేఖర్ ఇన్చార్జ్ కమిషనర్ మాట్లాడుతూ అనంతపురం నగర ప్రజలు నీటి వృదాను అరికట్టాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నీరు లేనిదే జీవం లేదని, నీటి సంరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు భద్రమైన వనరులను అందించవచ్చని పేర్కొన్నారు.

**అనంతరం హాజరైన సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.**

ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్, ూణ హార్టీకల్చర్ లక్ష్మయ్య, నరసింహ మున్సిపల్ ఆరోగ్య అధికారి (I/c), నాగ సుబ్బరాయుడు, TPRO MEPMA, కాటమయ్య జవీవీ MEPMA,వెంకటేష్, స్వచ్ఛ ఆంధ్ర ×జుజ సమన్వయకర్త, అనంతపురం, వీజ్రూహీూ జూం రిసోర్స్ పర్సన్స్ మరియు SHG గ్రూప్ సభ్యులు హాజరుకావడం జరిగినది.



## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర








**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 18 :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా కార్యాల యావరణం శుభ్రపరచడం జరిగింది. అలాగే కార్యాలయ సిబ్బంది చేత స్వర్ణా ంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్రలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి ఓబులు, డాక్టర్ విష్ణుమూర్తి, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, డాక్టర్ సురేందర్ రెడ్డి, డెమో నాగరాజు, పీఎంఓ నాగన్న, హెచ్ ఈ ఓ గంగాధర్, ఎన్ హెచ్ ఎం కిషోర్, పనింద్ర ,వెంకటేష్, బలరామిరెడ్డి,, సురేష్ శ్రీనివాసులు, ఆంజనేయులు,ఈశ్వరయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ఫెయిర్ ను ఆపాలి.

- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్.




**కడప ఏప్రిల్ 18 కదిలించే వార్త** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇతర రాష్ట్రాల భోగస్ యూనివర్సిటీలో చేర్పించడానికి నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ ఫెయిర్ ను ఆపాలని కడప జిల్లా ఆర్ఐఓ కార్యాలయం వద్ద రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆపుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర కార్యదర్శి జశ్వంత్, కిరణ్, సందీప్, సుదర్శన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ అమలులో వైవీయూ అధికారులు నిర్లక్ష్యం

- బాధ్యులపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసిన
- ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జగదీష్



**కదిలించే వార్త, కడప ఏప్రిల్ 18**
యోగివేమన విశ్వవిద్యాలయ సమాచార హక్కు చట్ట నిర్వహణాధికారులు సమాచార హక్కు చట్టాన్ని నీరుగారిస్తున్నారని, అడిగిన సమాచారాన్ని ఇవ్వకుండా డొంక తిరుగుడు సమాధానాలు పంపుతున్నారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. జగదీష్ యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బి. రాజశేఖర్ కు వినతి పత్రం ఇచ్చారు. శనివారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార దరఖాస్తులో అడిగిన సమాచారాన్ని ఇవ్వడం మానేసి దానిని దరఖాస్తుదారును 'సమాచారం వద్దని .రాసి ఇవ్వమని' ప్రలోభపెట్టే ప్రయత్నాలు కూడా చేస్తున్నారన్నారు.ఈ సందర్భంలో విశ్వవిద్యాలయానికి సమాచారం కోసం పంపిన దరఖాస్తులను, విశ్వవిద్యాలయ అధికారులు ఇచ్చిన నిర్లక్ష్య పూరిత సమాధాన పత్రాలను పత్రికల వారికి అందజేశారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710